

ఢిల్లీ నుంచి బీజేపీని తరిమేస్తా..
బెంగాల్ తర్వాత ఢిల్లీనే లక్ష్యం

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక



జయమంగళ వెంకటరమణ
రాజీనామా తిరస్కరణ...

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 58 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, శనివారం 25-04-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,

## బీఆర్ఎస్ పార్టీపై మరోసారి విమర్శలు గుప్పించిన కవిత

- బీఆర్ఎస్ పార్టీ పేరుతో పాటు ఆత్మను కూడా మార్చుకుందని విమర్శ
- మూల సిద్ధాంతం నుంచి తప్పుకుంటే పార్టీ మనుగడ సాగించలేదన్న కవిత
- తెలంగాణ ప్రజల ఆకాంక్షలు ఇంకా మిగిలే ఉన్నాయన్న కవిత



తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం కోసం పాతిక సంవత్సరాల క్రితం బీఆర్ఎస్ పుట్టిందని, కానీ గత కొన్నేళ్ళుగా ఆ పార్టీ తన పేరుతో పాటు పనితీరును, పార్టీ ఆత్మను కూడా మార్చుకుందని తెలంగాణ - మిగతా 2 లో

## రేవంత్ సర్కార్ చేసిన హత్య: కేటీఆర్

శంకర్ గౌడ్ ది ఆత్మహత్య కాదు..

- ఈ ఉదయం మృతి చెందిన శంకర్ గౌడ్
- పార్థివదేహాన్ని నర్సంపేట డిపో వద్దకు అనుమతించకపోవడం దుర్మార్గమన్న కేటీఆర్
- అరెస్ట్ చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని డిమాండ్

2 లో..



నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జరిగిన 'హత్య' అని ఆయన అన్నారు. శంకర్ గౌడ్ పార్థివదేహాన్ని

# ఆర్టీసీ డ్రైవర్ మృతిపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి కార్మికులకు కీలక విజ్ఞప్తి

- నర్సంపేట ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతిపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి
- మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ
- క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయంపై సీఎం తీవ్ర విచారం
- తొందరపాటు చర్యలకు పాల్పడవద్దని ఆర్టీసీ కార్మికులకు విజ్ఞప్తి
- సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని వెల్లడి





2లో

నర్సంపేట ఆర్టీసీ డిపోకు చెందిన డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అన్ని విధాలుగా

## ఆ ఉగ్ర నేతను పట్టిస్తే రూ.94 కోట్లు అమెరికా భారీ నజరానా ప్రకటన

- ఇరాక్ మిలీషియా నేత అబూ వాలా అల్ వాయెలీపై అమెరికా రివార్డు
- వాయెలీ ఇరాన్ మద్దతుతో నడిచే కతాయెబ్ సయ్యద్ అల్ షుహాదా నాయకుడు
- అమెరికా దళాలు, దౌత్య సిబ్బందిపై దాడులకు పాల్పడుతున్నందున ఈ నిర్ణయం
- సమాచారం అందించిన వారికి రక్షణతో పాటు పునరావాసం కల్పిస్తామన్న అమెరికా విదేశాంగ శాఖ
- గతంలో అమెరికా దళాలకు చిక్కి జైలు శిక్ష అనుభవించిన వాయెలీ



ఇరాక్‌లో ఇరాన్ మద్దతుతో పనిచేస్తున్న ఓ కీలక మిలీషియా నాయకుడిని పట్టిచ్చేందుకు అమెరికా భారీ నజరానా ప్రకటించింది. కతాయెబ్ సయ్యద్ అల్ షుహాదా (ఖూూ) అనే ఉగ్రవాద సంస్థకు నాయకుడైన హాషీమ్ ఫిన్యాన్ రహీమ్ అల్-సరాజీ అలియాస్ అబూ వాలా అల్ వాయెలీని అరెస్ట్ - మిగతా 2 లో

## ఒప్పందం కుదరకపోతే దాడులే

- ఇరాన్‌కు ట్రంప్ గట్టి హెచ్చరిక
- చర్చలు విఫలమైతే సైనిక చర్య తప్పదన్న ట్రంప్
- ఇప్పటికే 75 శాతం ఇరాన్ లక్ష్యాలను ధ్వంసం చేశామని వెల్లడి
- హర్మూజ్ జలసంధిని మూసివేసి ఆర్థికంగా దెబ్బతీస్తున్నామన్న ట్రంప్
- ఇరాన్‌ను అణ్వస్త్ర దేశంగా మారనీయబోమని స్పష్టీకరణ
- తాము అణ్వాయుధాలను ఉపయోగించబోమని హామీ



ఇరాన్‌తో చర్చలు విఫలమైతే సైనిక చర్య పునఃప్రారంభించే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంకేతాలిచ్చారు. అయితే, ఒప్పందం కుదుర్చుకోవడానికి తనకేమీ తొందరలేదని స్పష్టం చేశారు. శాశ్వతమైన ఒప్పందం కోసమే చూస్తున్నానని, ఒకవేళ టెహ్రాన్ ఒప్పుకోకపోతే మిగిలిన 25 శాతం లక్ష్యాలను కూడా సైనిక చర్య ద్వారా పూర్తి చేస్తానని ఆయన అన్నారు. ఇప్పటికే జరిగిన దాడుల్లో ఇరాన్ సైన్యాన్ని పూర్తిగా ఓడించామని ట్రంప్ పేర్కొన్నారు. "మేం ఇప్పటికే 75 శాతం లక్ష్యాలను ఛేదించాం" అని చెబుతూ, ఇరాన్ నావిక, వాయు, క్షిపణి సామర్థ్యాలకు తీవ్ర నష్టం కలిగించామని వివరించారు. వ్యూహాత్మకంగా కీలకమైన హర్మూజ్ జలసంధిపై తమకు పూర్తి నియంత్రణ ఉందని, ఇరాన్‌పై ఆర్థిక ఒత్తిడి పెంచేందుకు దాన్ని మూసివేశామని తెలిపారు. - మిగతా 2 లో

## బెంగాల్, తమిళనాడు, కేరళలో ఎవరు గెలుస్తారో చెప్పిన ఫరూక్ అబ్దుల్లా



- బెంగాల్‌లో దీదీ, తమిళనాడులో స్టాలిన్, కేరళలో కాంగ్రెస్ గెలుస్తుందని వ్యాఖ్య
- ఇజ్రాయెల్ తమను యుద్ధం వైపు పురికొల్పిందని ట్రంప్ తెలుసుకున్నారన్న ఫరూక్ అబ్దుల్లా
- ప్రతి దేశం యుద్ధం ముగింపు కోసం ప్రయత్నం చేయాలని సూచన

పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో గెలిచే పార్టీలపై నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా జోస్యం చెప్పారు. - మిగతా 2 లో

## రాజ్యసభలో ఆప్ డీలా పెరగనున్న బీజేపీ బలం

2 లో..



- ఆమ్ ఆద్మీ పార్టీకి భారీ షాక్ ఇచ్చిన ఎంపీ రాఘవ్ చద్దా
- పార్టీకి చెందిన 10 మంది రాజ్యసభ ఎంపీల్లో 7 మందితో బీజేపీలో విలీనం
- హర్భజన్ సింగ్, స్వాతి మలివాల్ కూడా బీజేపీలో చేరుతున్నట్లు ప్రకటన
- ఆప్‌లో ఉండలేని పరిస్థితి ఏర్పడిందని చద్దా ఆరోపణ
- తన స్థానంలో నియమించిన కొత్త డిప్యూటీ లీడర్‌ను కూడా తన వెంట తీసుకెళ్లిన చద్దా

ఆమ్ ఆద్మీ పార్టీకి (ఆప్) రాజ్యసభలో భారీ ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ సీనియర్ నేత, ఎంపీ రాఘవ్ చద్దాతో పాటు మొత్తం ఏడుగురు

# 'అకృత్యాల నుంచి ఆడబిడ్డలకు విముక్తి కల్పిస్తాం'

- బంగాల్ మహిళలకు ప్రధాని మోదీ హామీ
- బంగాల్ మహిళా ఓటర్ల మద్దతు కోరిన ప్రధాని మోదీ
- బీజేపీకి ఓటు వేస్తే ఆడబిడ్డలపై జరుగుతున్న అకృత్యాల నుంచి విముక్తి లభిస్తుందని వెల్లడి



2లో

బంగాల్ లో బీజేపీ పార్టీకి ఓటు వేస్తే, ఆడబిడ్డలపై టీఎంసీ ప్రభుత్వం కొనసాగిస్తున్న అకృత్యాల నుంచి విముక్తి కల్పిస్తామని ప్రధాని నరేంద్ర మోదీ హామీ ఇచ్చారు. బంగాల్ రెండో దశ ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో బీజేపీకి మద్దతు తెలపాలని

# ఇది నాకు కూడా కొత్తగానే ఉంది

- టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్‌ల శిక్షణ శిబిరానికి హాజరైన పార్టీ అధినేత చంద్రబాబు
- రాజకీయ పోరాటాలు చేశాను కానీ నేరగాళ్లతో పోరాడటం కొత్తగా ఉందని వ్యాఖ్యలు
- వైసీపీ ఒక కిల్లర్ పార్టీ అని, వారి ఆలోచనా విధానాన్ని అధ్యయనం చేయాలని సూచన
- దస్తగిరి హత్య, ఎమ్మెల్సీ అనంతబాబు ఉదంతాలను ప్రస్తావిస్తూ క్యాడర్‌ను అప్రమత్తం చేసిన సీఎం
- కార్యకర్తలే టీడీపీకి అధినేతలని, ప్రతి ఒక్కరూ నాయకుడిగా ఎదగాలని పిలుపు
- వైసీపీ విధ్వంసాన్ని ప్రజలకు గుర్తుచేస్తూ, ప్రభుత్వం చేస్తున్న మంచిని వివరించాలని దిశానిర్దేశం

"నా సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో రాజకీయ



2లో

పోరాటాలు చేశాను కానీ, నేరగాళ్లతో ఏనాడూ పోరాడలేదు. ప్రస్తుత పరిణామాల్లో క్రిమినల్స్‌తో రాజకీయం చేయాల్సిన పరిస్థితి రావడం నాకు కూడా కొత్తగానే ఉంది" అంటూ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత

## ఫేక్ వీడియోలపై మంత్రి లోకేష్ సీరియస్ వార్నింగ్

సీఎం హామీపై దుష్ప్రచారం..



- సీఎం చంద్రబాబు హామీపై సోషల్ మీడియాలో దుష్ప్రచారం
- తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన మంత్రి నారా లోకేష్
- బ్యాటరీ ఆటో హామీపై అసలు వాస్తవాలను వెల్లడించిన ప్రభుత్వం
- ఫేక్ వీడియోలు సృష్టిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరిక

ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీని వక్రీకరించి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్న - మిగతా 2 లో

## మహిళా బిల్లును అడ్డుకున్నారు



ఇండియా కూటమిపై రాష్ట్రవ్యాప్త నిరసనలకు సీఎం చంద్రబాబు పిలుపు మహిళా బిల్లును అడ్డుకున్న ఇండియా కూటమిపై నిరసనలు చేపట్టాలని చంద్రబాబు పిలుపు ఈ నెల 30లోగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలో ఆందోళనలు చేయాలని ఆదేశం 'స్త్రీ శక్తి' పేరుతో సదస్సులు నిర్వహించి వాస్తవాలు వివరించాలని సూచన డీలిమిటేషన్ సాకుతో కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే బిల్లును అడ్డుకున్నాయని ఆరోపణ ఎన్డీఏ మహిళా పక్షపాతి అని.. ఇండియా కూటమి మహిళా వ్యతిరేకి అని వ్యాఖ్య పార్లమెంట్‌లో మహిళా - మిగతా 2 లో

## దమ్ముంటే జగన్‌పై నేరుగా యుద్ధం చేయాలి

చంద్రబాబువి నీచ రాజకీయాలు



2 లో..

చంద్రబాబు ఆపదలో ఉన్నప్పుడల్లా ఈనాడు, ఆంధ్రజ్యోతి తప్పుడు కథనాలు అల్లుతున్నాయన్న సతీశ్ జగన్ కు సంబంధం లేని లింకులు పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపాటు పెద్ద దస్తగిరిని హత్య చేయాల్సిన అవసరం నిత్యానంద రెడ్డికి ఏముందని ప్రశ్న

## బెంగాల్, తమిళనాడు, కేరళలో ఎవరు గెలుస్తారో చెప్పిన ఫరూక్ అబ్దుల్లా

మొదటిపేజీ తరువాయి – బెంగాల్‌లో మమతా బెనర్జీ, కేరళలో కాంగ్రెస్, తమిళనాడులో స్టాలిన్ గెలవబోతున్నారని, ఇది దేవుడి ఆశీర్వాదమని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న మూడు కీలక రాష్ట్రాలలో ఇండియా కూటమి పక్షాలే విజయం సాధిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఇరాన్, అమెరికా యుద్ధం గురించి మీడియా ప్రతినిధులు ప్రశ్నించడంతో, శాంతి చాలా అవసరమని, ఆ యుద్ధం సాధ్యమైనంత త్వరగా ముగుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మధ్యప్రాచ్యంలో శాంతి నెలకొనకపోతే ఈ ప్రపంచానికి తీవ్ర సమస్యలు ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి దేశం, ప్రతి నాయకుడు ఈ యుద్ధం త్వరగా ముగిసేలా ప్రయత్నం చేయాలని సూచించారు. ఇరాన్‌తో యుద్ధం వైపు తమను ఇజ్రాయెల్ పురికొల్పిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలుసుకున్నారని ఆయన అన్నారు. శాంతి దిశగా ఆయన ఇప్పటికైనా చర్యలు తీసుకుంటారని భావిస్తున్నానని పేర్కొన్నారు. చైనా, రష్యాలు కూడా ఈ యుద్ధం త్వరగా ముగిసేలా జోక్యం చేసుకోవాలని అన్నారు. దేవుడి దయవల్ల యుద్ధం త్వరగా ముగియాలని కోరుకున్నారు. డ్రగ్స్‌పై పోరుకు కేంద్రం చేపట్టిన 'నషా ముక్త భారత్ అభియాన్'పై ఫరూక్ అబ్దుల్లా స్పందించారు. ఈ పోరాటం విజయం సాధించాలంటే ప్రజల మద్దతు అవసరమని అన్నారు. ప్రజల భాగస్వామ్యం లేకపోతే డ్రగ్స్ ముప్పును అంతం చేయలేమని వ్యాఖ్యానించారు. ప్రజలు మద్దతిస్తే దేవుడి దయవల్ల ఈ ముప్పు అంతమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## బీఆర్ఎస్ పార్టీపై మరోసారి విమర్శలు గుప్పించిన కవిత

మొదటిపేజీ తరువాయి – జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విమర్శించారు. రేపు కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్న నేపథ్యంలో ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడారు. పేరు మార్పు మొదలు ప్రతి విషయంలో టీఆర్ఎస్ మారిందని, దీనితో ఆ పార్టీకి ప్రజలతో ఉన్న పేగుబంధం తెగిపోయిందని అన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా తన ప్రాథమిక ఉద్దేశం, మూల సిద్ధాంతం నుంచి పక్కకు తప్పుకుంటే ఆ పార్టీ ఎక్కువ కాలం మనుగడ సాగించలేదని అన్నారు. బీఆర్ఎస్ తన ప్రాథమిక ఉద్దేశం నుంచి పక్కకు తప్పుకోవడం వల్ల ఆ పార్టీకి ఈ పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం మారినా తెలంగాణలో ఎన్నో సమస్యలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల ఆంక్షలు ఇంకా మిగిలే ఉన్నాయని అన్నారు. వీటిని సాధించడమే తాను ప్రారంభించబోయే పార్టీ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రజల కోసం పని చేసే స్వచ్ఛమైన ప్రాంతీయ పార్టీ అవసరం ఇప్పుడు తెలంగాణకు ఉందని అన్నారు.

## రేవంత్ సర్కార్ చేసిన హత్య: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి – నర్సంపేట డిపో వద్దకు తీసుకెళ్లి నివాళులు అర్పించేందుకు కూడా అనుమతించకపోవడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు. అరెస్టు చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సహా కార్మిక నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కుటుంబ పెద్దను కోల్పోయిన శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో ఒకేరోజు ముగ్గురు ఆర్టీసీ డ్రైవర్లు ఆత్మహత్యాయత్నం చేయడం తెలంగాణ చరిత్రలో ఒక 'చీకటి రోజు' అని, అయినా ప్రభుత్వంలో చలనం లేకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. ఆర్టీసీ కార్మికులు ఎవరూ అధైర్యపడవద్దని, బీఆర్ఎస్ పార్టీ పూర్తి అండగా ఉంటుందని, ప్రభుత్వ మెడలు వంచి హక్కులు సాధించుకుందామని పిలుపునిచ్చారు.

## ఒప్పందం కుదరకపోతే దాడులే

మొదటిపేజీ తరువాయి – "మేం జలసంధిని తెరిస్తే, వారికి రోజుకు 500 మిలియన్ డాలర్ల ఆదాయం వస్తుంది. ఒప్పందం కుదిరే వరకు అలా జరగనివ్వను" అని ఆయన అన్నారు. ఈ వివాదం మొత్తం ఇరాన్ అణ్వస్త్రం చుట్టూనే తిరుగుతోందని ట్రంప్ స్పష్టం చేశారు. "వారు అణు బాంబును కలిగి ఉండటానికి వీల్లేదు. దాన్ని మేం జరగనివ్వం" అని అన్నారు. అదే సమయంలో అమెరికా మాత్రం అణ్వాయుధాలను ఉపయోగించదని హామీ ఇచ్చారు. "నేను దాన్ని వాడను. అణ్వాయుధాన్ని ఎవరూ ఉపయోగించకూడదు" అని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, అమెరికా విజ్ఞప్తి మేరకు ఇరాన్‌లో ఉరిశిక్ష ఎదుర్కొంటున్న ఎనిమిది మంది మహిళలను విడుదల చేయనున్నారని, ఇది తమ దౌత్యపరమైన విజయమని ఆయన సూచించారు.

## ఆర్టీసీ డ్రైవర్ మృతిపై సీఎం రేవంత్ దిగ్భ్రాంతి కార్మికులకు కీలక విజ్ఞప్తి

మొదటిపేజీ తరువాయి – ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. శంకర్ గౌడ్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ.. "క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయం ఆ కుటుంబాన్ని దుఃఖసాగరంలో ముంచింది" అని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్చలు జరుపుతోందని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆర్టీసీ కార్మికులు ఎవరూ ఎలాంటి తొందరపాటు, ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోవద్దని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన హామీ ఇచ్చారు.

## రాజ్యసభలో ఆప్ డీలా పెరగనున్న బీజేపీ బలం

మొదటిపేజీ తరువాయి – రాజ్యసభ సభ్యులు బీజేపీలో చేరుతున్నట్టు ప్రకటించారు. రాఘవ్ చద్దాతో కలిసి ప్రముఖ క్రికెటర్ హర్భజన్ సింగ్, స్వాతి మలివాల్, అశోక్ మిట్టల్ వంటి ముఖ్య నేతలు కూడా పార్టీ మారడం ఢిల్లీ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తోంది. మీడియా సమావేశంలో మాట్లాడిన రాఘవ్ చద్దా, ఆప్‌లోని పది మంది రాజ్యసభ సభ్యుల్లో ఏడుగురు సభ్యులం బీజేపీలో విలీనం కావాలని నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు. ఎంపీలు అశోక్ మిట్టల్, సందీప్ పాఠక్‌లతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడిన రాఘవ్ చద్దా, తమ వర్గం బీజేపీలో విలీనం అవుతున్నట్లు అధికారికంగా వెల్లడించారు. "రాజ్యాంగంలోని నిబంధనలకు అనుగుణంగా, రాజ్యసభలోని ఆప్ సభ్యుల్లో మూడింట రెండొంతుల మందిమి బీజేపీలో విలీనం కావాలని నిర్ణయించుకున్నాం" అని ఆయన స్పష్టం చేశారు. కాగా, ఈ పరిణామంతో రాజ్యసభలో బీజేపీ బలం మరింత పెరగనుంది. ప్రస్తుతం బీజేపీ 106 మంది సభ్యులతో పెద్దల సభలో అతిపెద్ద పార్టీగా కొనసాగుతోంది. తాజాగా ఆప్ నుంచి ఏడుగురు ఎంపీల చేరికతో బీజేపీ బలం 113కి పెరగనుంది. అంతేకాదు, మిత్రపక్షాలతో కలిపి బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి బలం 125కి చేరుతుంది. కొన్ని రోజుల క్రితమే రాఘవ్ చద్దాను రాజ్యసభలో పార్టీ డిప్యూటీ లీడర్ పదవి నుంచి ఆప్ అధిష్ఠానం తొలగించింది. ఆయన స్థానంలో అశోక్ మిట్టల్‌ను నియమించింది. అయితే, ఇప్పుడు చద్దాతో పాటు ఆ కొత్త డిప్యూటీ లీడర్ అశోక్ మిట్టల్ కూడా బీజేపీలో చేరనుండడం గమనార్హం. పార్టీతో విభేదాల నేపథ్యంలో ఇటీవల చద్దా తన పార్లమెంటరీ పనితీరును వివరిస్తూ ఓ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం అప్పట్లో చర్చనీయాంశమైంది. ఈ తాజా పరిణామంతో ఆప్‌లో అంతర్గత సంక్షోభం తీవ్రస్థాయికి చేరినట్లు స్పష్టమవుతోంది.

## దమ్ముంటే జగన్‌పై నేరుగా యుద్ధం చేయాలి



మొదటిపేజీ తరువాయి – చంద్రబాబు ఆపదలో ఉన్నప్పుడల్లా ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు తప్పుడు కథనాలు అల్లుతున్నాయని వైసీపీ ప్రధాన కార్యదర్శి సతీశ్ రెడ్డి ఆరోపించారు. జగన్ కు లేనిపోని లింకులు పెడుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. వేంపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల హామీల అమలు నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికే చంద్రబాబు ఇలాంటి 'పొలిటికల్ గేమ్స్' ఆడుతున్నారని విమర్శించారు. మాచర్లలో టీడీపీ నేతలు తమలో తాము చంపుకుంటే, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మీద అక్రమ కేసులు పెట్టారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జరుగుతున్న హత్యలకు ఏ1గా చంద్రబాబుపైనే కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. పెద్ద దస్తగిరిని హత్య చేయాల్సిన అవసరం నిత్యానంద రెడ్డికి ఏముందని ప్రశ్నించారు. దేవుడు అన్నిటికీ లెక్కలు రాస్తున్నాడని వ్యాఖ్యానించారు. పెద్ద దస్తగిరి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదును కూడా పట్టించుకోకుండా ఈనాడులో కథనాలు రాస్తున్నారని విమర్శించారు. నీచ రాజకీయాలు మానుకుని, దమ్ముంటే వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారితో నేరుగా యుద్ధం చేయాలని చంద్రబాబుకు సవాల్ విసిరారు.

# ఇది నాకు కూడా కొత్తగానే ఉంది







మొదటిపేజీ తరువాయి – చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన క్లస్టర్ ఇంఛార్జ్‌ల శిక్షణా తరగతుల్లో భాగంగా ఏర్పాటు చేసిన 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమకాలీన రాజకీయాలపై పార్టీ శ్రేణులకు ఆయన దిశానిర్దేశం చేశారు. వైసీపీని ఒక 'కిల్లర్ పార్టీ'గా అభివర్ణించిన చంద్రబాబు, ఆ పార్టీ ఆలోచనా విధానాన్ని ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ కౌంటర్ ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ అధికారంలో లేకపోయినా వారి అరాచకాలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. ఇటీవల కడపలో జరిగిన దస్తగిరి హత్య, ఎమ్మెల్సీ అనంతబాబు వ్యవహారం వంటి ఘటనలను ఉదాహరణలుగా చూపించారు. "కడపలో ప్రభుత్వ భూముల పంపకాల్లో తేడాలు రావడంతో సొంత పార్టీ కార్యకర్త దస్తగిరినే హత్య చేశారు. డిప్యూటీ మేయర్ నిత్యానందరెడ్డి, జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి కలిసి ఈ దోపిడీకి పాల్పడ్డారు. వాళ్ల మనుషుల్ని వాళ్లే చంపుకుని, ఆ నేరాన్ని మనపై నెట్టే ప్రయత్నం చేస్తారు. ఇలాంటి వాటి పట్ల అత్యంత జాగ్రత్తగా ఉండాలి" అని చంద్రబాబు హెచ్చరించారు. అదేవిధంగా, డ్రైవర్ సుబ్రహ్మణ్యంను హత్య ఉదంతాన్ని గుర్తుచేస్తూ, ఎమ్మెల్సీ అనంతబాబు సాక్షులను సైతం బెదిరించారని ఆరోపించారు. "రోడ్ల మీదకు వస్తారు, రెచ్చగొడతారు, ప్రజలను ఇబ్బందులు పెడతారు. చర్యలు తీసుకుంటే దాన్ని రాజకీయం అంటారు. అన్యాయం జరిగిందని పరామర్శకు వెళ్లి, సొంత కార్యకర్తలను కార్ల కింద తొక్కించి చంపుతారు. కానీ తన కారు కింద పడిన కార్యకర్తను మాత్రం పరామర్శించరు. ఇలాంటి పార్టీని నా జీవితంలో ఎప్పుడూ చూడలేదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2019-24 మధ్య జరిగిన విధ్వంసాన్ని ప్రజలకు నిత్యం గుర్తుచేయాలని, అదే సమయంలో ప్రభుత్వం చేస్తున్న మంచి పనులను, వాటి అమలులో పడుతున్న కష్టాన్ని ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. "నన్ను అరెస్టు చేసినా, పార్టీని ఎన్ని ఇబ్బందులు పెట్టినా కార్యకర్తలను కాపాడుకున్నాను. టీడీపీలో కార్యకర్తలే అధినేతలు. ప్రతి కార్యకర్తను నాయకుడిగా తీర్చిదిద్దుతాం. రైట్ రాయల్‌గా బతకాలి. పార్టీ ఇచ్చే అవకాశాలను అందిపుచ్చుకుని మీరు ఎదగాలి" అని ఆయన పిలుపునిచ్చారు. సుదీర్ఘకాలం అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలకు మంచి చేస్తే వారే మనల్ని గుర్తుంచుకుంటారని చంద్రబాబు హితవు పలికారు.

# ఫేక్ వీడియోలపై మంత్రి లోకేష్ సీరియస్ వార్నింగ్

మొదటిపేజీ తరువాయి – వారిపై మంత్రి నారా లోకేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వీడియోలను ఎడిట్ చేసి దుష్ప్రచారం చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. వైసీపీ ఎన్నిసార్లు చెప్పినా తన తప్పుడు ప్రచారాల అలవాటును మార్చుకోవడం లేదని విమర్శించారు.

### అసలేం జరిగిందంటే..

తిరుపతి జిల్లా నాయుడుపేటలో మార్చి 30న జరిగిన టిడ్కో ఇళ్ల గృహప్రవేశాల కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముక్కర అంబిక అనే లబ్ధిదారురాలి ఇంటికి వెళ్లి సత్యనారాయణ స్వామి వ్రతంలో పాలుపంచుకున్నారు. ఆమె భర్త ఆటో డ్రైవర్ అని తెలుసుకుని, ఆయనకు జీవనోపాధి కోసం ఒక బ్యాటరీ ఆటోను ఇప్పించాలని జిల్లా కలెక్టర్‌ను అక్కడికక్కడే ఆదేశించారు.

### వక్రీకరణ ఇలా..

సీఎం ఆ ఇంటి నుంచి బయటకు వస్తుండగా, ఎదురుగా ఉన్న మరో ఇంటి వద్ద ఒక మహిళ తన చదువుకున్న కుమారుడికి ఉద్యోగం ఇప్పించాలని కోరారు. అయితే కొందరు ఈ రెండు వేర్వేరు సంఘటనలను కలిపి, 'చదువుకున్న యువకుడికి ఆటో కొనిపెడతారట' అంటూ అపహాస్యం చేస్తూ వీడియోలను ఎడిట్ చేసి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని లోకేష్ తెలిపారు. గతంలోనే ఈ అంశంపై ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్ చెక్ విభాగం ద్వారా వివరణ ఇచ్చామని, అయినా మళ్లీ అదే అంశంపై దుష్ప్రచారం చేయడం దురుద్దేశపూర్వకమని ఆయన అన్నారు. వీడియోలను తప్పుడు అర్థం వచ్చేలా ఎడిట్ చేసి ప్రచారం చేయడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.

# మహిళా బిల్లును అడ్డుకున్నారు

మొదటిపేజీ తరువాయి – రిజర్వేషన్ బిల్లును ఇండియా కూటమి పక్షాలు అడ్డుకున్నాయని ఆరోపిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని సీఎం చంద్రబాబు ఎన్డీఏ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇవాళ ఆయన ఎన్డీఏ ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, జనసేన నుంచి మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొన్నారు. మహిళలకు అన్యాయం చేసిన పార్టీల వైఖరిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ నెల 30వ తేదీలోగా రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిల్లో నిరసనలు, ఆందోళనలు చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. ఇండియా కూటమి తీరును నిరసిస్తూ 'స్త్రీ శక్తి' పేరుతో సదస్సులు నిర్వహించాలని సూచించారు. టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పూర్తి సమన్వయంతో ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "మహిళా రిజర్వేషన్లను అడ్డుకుని ఇండియా కూటమి పార్టీలు మహిళలకు తీవ్ర అన్యాయం చేశాయి. కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే పార్టీలకు ఒక్క మహిళ కూడా ఓటు వేయకూడదు. ఎన్డీఏ మహిళా పక్షపాతి అయితే, ఇండియా కూటమి మహిళా వ్యతిరేకి" అని వ్యాఖ్యానించారు. మహిళా బిల్లును కాంగ్రెస్ పార్టీ 1996 నుంచి అడ్డుకుంటూనే ఉందని చంద్రబాబు విమర్శించారు. గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజ్యసభలో బిల్లు పెడితే బీజేపీ మద్దతిచ్చిందని, కానీ లోక్‌సభలో మాత్రం కాంగ్రెస్ ఆ బిల్లును ప్రవేశపెట్టలేదని గుర్తుచేశారు. ఇప్పుడు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బిల్లు తీసుకొస్తే, డీలిమిటేషన్ అనే సాకు చూపి దానిని వీగిపోయేలా చేశారని ఆరోపించారు. డీలిమిటేషన్ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు ఎలాంటి నష్టం జరగదని, ఏ రాష్ట్రానికీ ఇబ్బంది రానివ్వబోమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టమైన హామీ ఇచ్చారని చంద్రబాబు తెలిపారు. అవసరమైతే బిల్లులో మార్పులు చేస్తామని చెప్పినా, మహిళా బిల్లును అడ్డుకోవాలనే దురుద్దేశంతోనే ఇండియా కూటమి పార్టీలు డీలిమిటేషన్ అంశాన్ని తెరపైకి తెచ్చాయని విమర్శించారు. దేశంలోనే తొలిసారిగా స్వర్గీయ ఎన్టీఆర్ మహిళా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేశారని, స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించింది కూడా తమ ప్రభుత్వమేనని చంద్రబాబు గుర్తుచేశారు.

## ఆ ఉగ్ర నేతను పట్టిస్తే రూ.94 కోట్లు అమెరికా భారీ నజరానా ప్రకటన

మొదటిపేజీ తరువాయి – చేయడానికి దారితీసే సమాచారం అందిస్తే 10 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 94 కోట్లు) రివార్డుగా ఇస్తామని ప్రకటించింది. అమెరికా విదేశాంగ శాఖకు చెందిన "రివార్డ్స్ ఫర్ జస్టిస్" కార్యక్రమం కింద ఈ ప్రకటన వెలువడింది. ఇరాక్, సిరియాలలో అమెరికా దళాలు, దౌత్య కార్యాలయాలపై దాడులకు, ఇరాకీ పౌరుల మరణాలకు వాయెలీ నేతృత్వంలోని గ్రూప్ బాధ్యత వహించాలని అమెరికా ఆరోపించింది. సమాచారం అందించిన వారికి పూర్తి రక్షణతో పాటు, అవసరమైతే పునరావాసం కూడా కల్పిస్తామని స్పష్టం చేసింది. ఇరాక్‌లో ఇరాన్ అనుకూల మిలీషియాలపై ఒత్తిడి పెంచి, వాటిని కట్టడి చేసే కొత్త ప్రధానమంత్రి నియామకాన్ని ప్రోత్సహించే వ్యూహంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

### ఎవరీ అబూ వాలా అల్ వాయెలీ?

అబూ వాలా అల్ వాయెలీ కేఎస్ఎస్ గ్రూప్‌లో చేరకముందు కతాయెబ్ హిజ్బుల్లా (ఖఌ) అనే మరో అమెరికా వ్యతిరేక షియా మిలీషియాలో సభ్యుడిగా ఉండేవాడు. ఆ సమయంలో ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడినందుకు అమెరికా దళాలకు పట్టుబడి 2010లో విడుదలయ్యాడు. ఆ తర్వాత సిరియా అంతర్యుద్ధం సమయంలో కేఎస్ఎస్ గ్రూప్‌లో చేరాడు. వాయెలీ నాయకత్వం వహిస్తున్న కేఎస్ఎస్ సంస్థ, ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (×=+జ) భావజాలంతో, వారి మద్దతుతో పనిచేస్తుంది. ఈ సంస్థ యెమెన్‌లోని హౌతీలకు కూడా తన మద్దతు ప్రకటించింది. విచిత్రమేమిటంటే, కేఎస్ఎస్ ఫైటర్లు ఇరాక్ అధికారిక భద్రతా దళాల్లో భాగమైన పాప్యులర్ మొబిలైజేషన్ కమిటీ (ౡవీజ)లోని 14వ బ్రిగేడ్‌గా కూడా కొనసాగుతున్నారు. కేఎస్ఎస్ కార్యకలాపాలను గమనించిన అమెరికా, 2023 నవంబర్ 17న వాయెలీని అంతర్జాతీయ ఉగ్రవాదిగా ప్రకటించింది. గడిచిన దశాబ్ద కాలంలో ఈ గ్రూపు అమెరికా దళాలపై దాదాపు 1,000 దాడులకు పాల్పడినట్లు నివేదికలున్నాయి.

# 'అకృత్యాల నుంచి ఆడబిడ్డలకు విముక్తి కల్పిస్తాం'



ఆ రాష్ట్ర మహిళా ఓటర్లకు ఆయన విజ్ఞప్తి చేశారు. "టీఎంసీ ఒక మహిళా వ్యతిరేక పార్టీ. బీజేపీ మహిళా నేతృత్వంలోని అభివృద్ధి నమూనాపై పనిచేస్తుంది. మీరు మా బీజేపీ పార్టీకి ఓటు వేయండి. ఏళ్ల తరబడి పడుతున్న కష్టాల నుంచి మేము బంగాల్?కు విముక్తి కల్పిస్తాం. టీఎంసీ భయం నుంచి విముక్తి, టీఎంసీ అవినీతి నుంచి విముక్తి, టీఎంసీ సిండికేట్ నుంచి విముక్తి, ఆడబిడ్డలపై జరుగుతున్న అకృత్యాల నుంచి విముక్తి, వలసల ఒత్తిడి నుంచి విముక్తి, నిరుద్యోగం నుంచి విముక్తి, చొరబాటుదారుల ఆక్రమణ నుంచి విముక్తి కల్పిస్తాం."

**– ప్రధాని నరేంద్ర మోదీ**

### మమతా బెనర్జీ వ్యాఖ్యలపై మోదీ ఫైర్

మహిళలు రాత్రిపూట బయటకు రావద్దని బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చేసిన వ్యాఖ్యలను కూడా ప్రధాని మోదీ తీవ్రంగా తప్పుబట్టారు. దేశాన్ని ఉలిక్కిపడేలా చేసిన ఆర్ జీ కర్ మెడికల్ కాలేజ్ హత్యాచారం ఉదంతాన్ని ప్రస్తావిస్తూ, ఆ ఘోరమైన నేరానికి టీఎంసీ పార్టీయే బాధ్యత వహించాలని మోదీ అన్నారు. బాధితురాలి తల్లిని తమ పార్టీ అభ్యర్థిగా ప్రకటించినట్లు ఆయన వెల్లడించారు. "బంగాల్ లో మహిళలు న్యాయం కోరితే, టీఎంసీ వారిని ఇళ్ల నుంచి బయటకు రావద్దని చెబుతోంది. ఆ తల్లి తన కూతురిని డాక్టరుగా చూడాలని అనుకుంది. కానీ టీఎంసీ కూతురిని కన్నతల్లికి దూరం చేసింది. మేము ఆ బాధిత తల్లిని మా పార్టీ అభ్యర్థిగా నిలబెట్టాం. సందేశ్ కాళీ బాధితురాలికి కూడా నాయకత్వం వహించే అవకాశం కల్పించాం."

**– ప్రధాని నరేంద్ర మోదీ**

### మహిళా శక్తిపై పూర్తి నమ్మకం ఉంది!

బంగాల్? మహిళా శక్తిపై తనకు పూర్తి నమ్మకం ఉందని, వారు 21వ శతాబ్దపు బంగాల్ కొత్త చరిత్రను రాస్తారని మోదీ ధీమా వ్యక్తం చేశారు. "బంగాల్ మహిళా శక్తిని నేను చూస్తున్నాను. వారు 21వ శతాబ్దపు బంగాల్ నవ చరిత్రను రాయనున్నారు. ఇకపై మేము టీఎంసీ ప్రభుత్వాన్ని మార్చితీరుతాం, ఇకపై మేము దానిని సహించమని బంగాల్ లోని ప్రతి మహిళ చెబుతోంది. బంగాల్?లోని ప్రతి ఆడబిడ్డకు నేను హామీ ఇస్తున్నాను. బీజేపీ మీ కలలను కలుషితం కానివ్వదు" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

### ఇది మోదీ గ్యారెంటీ!

"బంగాల్ రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, మహిళలకు భద్రత కల్పిస్తాం. తప్పు చేసిన వారు శిక్షించబడతారు. మే 4న బీజేపీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, ప్రతి అన్యాయం, ప్రతి అకృత్యంపై ఫైళ్లు తెరుస్తాం. ఇది మోదీ గ్యారెంటీ" అని అన్నారు. 'బంగాల్ లోని ప్రతి సోదరి, కుమార్తె కలలను నెరవేర్చడానికి, వారి జీవితాలను సులభతరం చేయడానికి బీజేపీ కట్టుబడి ఉంది. బంగాల్ సోదరీమణులకు బీజేపీ నేరుగా ఇచ్చే వాగ్దానం ఏమిటంటే, బీజేపీ మీకు భద్రత ఇస్తుంది. గౌరవం ఇస్తుంది. బీజేపీతోనే మీకు ఐశ్వర్యం లభిస్తుంది. బీజేపీ ప్రభుత్వంలో ప్రతి మహిళ జీవితంలో సంతోషం వస్తుంది. పేద సోదరీమణులకు ఉచిత రేషన్ అందిస్తుంది. ఏ సిండికేట్ కూడా మీ హక్కులను లాక్కోలేదు" అని మోదీ పేర్కొన్నారు. కాగా, భారత ఎన్నికల సంఘం తాజా గణాంకాల ప్రకారం, బంగాల్ మొదటి దశ పోలింగ్ 91.91 శాతం మేర నమోదైంది. స్వతంత్రం వచ్చిన తర్వాత ఇంత భారీగా పోలింగ్ నమోదు కావడం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. ఇక రెండో దశ పోలింగ్ ఏప్రిల్ 29న జరగనుంది. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన షబ్బీర్ అలీ





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం గాంధారి మండల కేంద్రానికి చెందిన అల్తాఫ్ గారు ఇటీవల కాలంలో మరణించిన వార్త విధితమే. వారి కుటుంబసభ్యులను పరామర్శించి 50వేల రూపాయల ఆర్థిక సహాయం చేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ గారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ గారు, సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్ గారు, సీనియర్ నాయకులు ఇప్ప శ్రీనివాస్, షేరు, అంజాద్, షరీఫ్ తతిదారులు పాల్గొన్నారు.

# ఢిల్లీవాల స్వీట్ హోమ్ లో నకిలీ దందా పై ఫుడ్ ఇన్స్పెక్టర్ కు ఫిర్యాదు

-పిల్లలు తినే నకిలీ చాక్లెట్లు అమ్ముతున్నారని..

-తనిఖీ చేస్తే మరిన్ని విషయాలు బయటికి వచ్చి అవకాశం..




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం మామిడిపల్లి చౌరస్తా లో గల ఢిల్లీవాల స్వీట్ హోమ్ లో నకిలీ బౌంటి చాక్లెట్లు విక్రయించిన స్వీట్ హోం వారిపై చర్యలు తీసుకోవాలని పిప్రి మాజీ ఎంపీటీసీ సభ్యుడు సామేర సురేష్ ఫుడ్ ఇన్స్ పెక్టర్ కు గురువారం ఫిర్యాదు చేశారు. నిజామాబాద్ లోని ఆహార భద్రత జిల్లా కార్యాలయంలో నకిలీ చాక్లెట్ల విక్రయం పై ఫిర్యాదు చేశారు. స్వీట్ హోమ్ లో విక్రయించిన బౌంటి చాక్లెట్ల కవర్ పై ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ నెంబర్, ఎమ్మార్పీ ధర లేదన్నారు. అదేవిధంగా మ్యానుఫ్యాక్చర్ అడ్రస్ లేని చాక్లెట్ ను విక్రయించారని చెప్పారు. ఈ విషయమై స్వీట్ హోమ్ యజమానులకు ప్రశ్నించగా ఈ చాక్లెట్ల విక్రయం పై సంబంధంలేనట్లు మాట్లాడారని చెప్పారు. ఈ బౌంటి నకిలీ చాక్లెట్లను విక్రయించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. 6 ఒరిజినల్ చాక్లెట్లు, ఎమ్మార్పీ, ఎఫ్ ఎస్ ఎస్ ఏఐ నెంబర్ లేని 11 నకిలీ చాక్లెట్లతో పాటు స్వీట్ హోమ్ లో కొనుగోలు చేసిన బిల్లును సైతం ఆహార భద్రత జిల్లా అధికారికి ఆయన అందజేశారు. తనిఖీ చేస్తే మరిన్ని విషయాలు బయటకు వచ్చే అవకాశం ఉందని, నకిలీవని రుజువైతే స్వీట్ హోమ్ ను సీస్ చేయాలన్నారు.

# వడగండ్ల వానతో నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

-దొడ్డు రకం వరి ధాన్యంలో కాలాయాపన చేయకుండా కొనుగోలు చేయాలి..

-ఏఐయుకేఎస్-సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ డిమాండ్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, సిరికొండ, ధర్పల్లి, ఇందల్వాయి, డిచ్పల్లి, ఆర్మూర్, జక్రాన్పల్లి, భీంగల్, మోర్తాడ్, ఎర్గట్ల, కమ్మర్పల్లి మండలాల్లో ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి వరి ధాన్యం, మొక్కజొన్న, టమాటా, మిర్చి, నువ్వులు, మామిడి పంటలు 50 శాతం మరికొన్నిచోట్ల పూర్తిగా దెబ్బతిని ఆర్థికంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలని, అలాగే దొడ్డు రకం వరిని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు రామకృష్ణ, అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) రాష్ట్ర కార్యదర్శి దేవారం, జిల్లా అధ్యక్షుడు సురేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాబన్న, కార్యదర్శి రిక్క దామోదర్, జిల్లా కార్యదర్శి కిషన్, జిల్లా కోశాధికారి లింబాద్రి, సిహెచ్ పోషన్న తదితరులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలి

-యూనియన్లను పునరుద్ధరించాలి..

-పిఆర్సి నీ వెంటనే విడుదల చేయాలి..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని ఆర్టీసీ కార్మికులు గత మూడు రోజులుగా చేస్తున్న సమ్మెకు టిడిపి సీనియర్ నాయకుడు దేగాం యాద గౌడ్ శుక్రవారం మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీని ప్రభుత్వం లో విలీనం చేస్తామని మేనిఫెస్టోలో పెట్టడం వల్లే ఆర్టీసీ కార్మికులు కాంగ్రెస్ పార్టీ మాటలను నమ్మి ఓట్లు వేస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిందని ఆయన గుర్తు చేశారు, 29 డిమాండ్లు పరిష్కరిస్తామని, మూడు డిమాండ్లు ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, యూనియన్లను పునరుద్ధరించడం, పి ఆర్ సి ని అమలు చేసే విషయాలు తమ పరిధిలో లేవని చెప్పడం హాస్యస్పదంగా ఉందన్నారు. న్యాయపరమైన డిమాండ్ల కోసం కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించకపోతే కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు టిడిపి పార్టీ మద్దతు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి నారాయణ, దంతాల ఆనంద్, ఫిర్యాదు శేఖర్, బత్తుల శేఖర్, రాగం రవి, మధు మోరే, బుల్లబ్బాయి, బత్తుల శ్రీనివాస్, వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# బూత్ స్థాయిలో పార్టీ ని బలోపేతం చేయాలి

ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలి..

అవినీతి లేని కామారెడ్డి కోసం అలుపెరుగని పోరాటం..

కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి..






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్);** కామారెడ్డి పట్టణం లోని రాజరెడ్డి గార్డెన్స్ లో కామారెడ్డి నియోజకవర్గం పరిధిలోని మండల, గ్రామ, పోలింగ్ బూత్ అధ్యక్షులు కార్యదర్శుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ. బూత్ స్థాయిలో పార్టీ ని బలోపేతం చేయాలని పార్టీ బలోపేతం అయినప్పుడే అన్ని ఎన్నికల్లో గెలవగలం అని అన్నారు. రాష్ట్రంలో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలనీ, ఈ ఎన్నికల్లో అందరు పోటీ చేసి గెలిచి కార్యకర్తలు నాయకులుగా అయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ రెండున్నర ఏళ్లలో అవినీతి లేని కామారెడ్డి కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నాని అందు కోసం భవిష్యత్తులో ఉద్యమాలు చేయటానికి అయినా తాను సిద్దమే అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ హామీల అమలుకై ఉద్యమం చేయటానికి కూడా అందరు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ,నాయకులు పాల్గొన్నారు.

# టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో కార్మిక బాట




**బెల్లంపల్లి ఏప్రిల్ 24(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా కాసిపేట గని పై కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికై శుక్రవారం టిఎన్టియుసి ఆధ్వర్యంలో కార్మిక బాట నిర్వహించడం జరిగింది.కాసిపేట గని పైన వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న కార్మికులు టిఎన్టియుసి నాయకుల దృష్టికి అనేక సమస్యలు పరిష్కారం కావడం లేదని తెలియజేసినారు.ప్రధానంగా అనారోగ్యంతో బాధపడుతూ మెడికల్ బోర్డు కు దరఖాస్తు చేసుకున్న ఇంతవరకు సింగరేణి యాజమాన్యం మెడికల్ బోర్డు నిర్వహించడం లేదని, వెంటనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయుటకు కృషి చేయాలని అలాగే అండర్ గ్రౌండ్ లో పనిచేస్తున్న కోల్ కట్టర్స్ కు డ్రిల్ రాడ్స్,డ్రిల్ బిట్స్,,లైన్మెన్ లకు లైన్లు కొట్టుటకు సరి అయిన మ్యాన్ పవర్ లైన్లు కొట్టుటకు కీలాలు గిరిమెట్లు కొరత,సపోర్టుమెన్లకు అందుబాటులో మెటీరియల్ ఉంచకపోవడం మైనింగ్ డిప్లమా చేసిన ఓవర్ మన్ చే సర్దార్ కం షాట్ ఫైరింగ్ 3 పనులు చేయించరాదు.మైనింగ్ ఓఎంలకు అగ్రిమెంట్ ప్రకారంగా ఐదు సంవత్సరాలు దాటిన వెంటనే బి గ్రేడ్ ఇవ్వాలి అలాగే గని లోపల పనిచేస్తున్న కార్మికులకు శాశ్వతంగా మినరల్ వాటర్ సప్లై చేయాలి పదవి విరమణ చేసిన రోజుననే అతనికి వచ్చే టెర్మినల్ బెనిఫిట్స్ అదే రోజు చెల్లించాలి ఎస్ డి ఎల్ఎల్హెచ్డి నడిపిస్తున్నటువంటి ఆపరేటర్లకు ఏ గ్రేడ్ కట్టి ఇవ్వాలి.11వ వేతన కాలపరిమితి 1/7/2026 మూగనున్నందున వెంటనే 12వ వేజ్ బోర్డు ఏర్పాటు చేయాలి.కార్మికులు గనిపైన ఎదుర్కొంటున్నటువంటి పలు సమస్యలను పరిష్కరించడంలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాలు విఫలమైనయని ఇట్టి సమస్యలను గని మేనేజర్ దృష్టికి టిఎన్టియుసి నాయకులు తీసుకువెళ్లిన పనిముట్ల కొరత ఉందని జిఎం దృష్టికి కూడా తీసుకు వెళ్లి సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని తెలియజేసినారు. ఒకవేళ సమస్యలు పరిష్కారం కానట్లయితే జిఎం ఆఫీసు ముందు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఎస్సీఎల్యు,టిఎన్టియుసి ప్రధాన కార్యదర్శి టి.మనీ రామ్ సింగ్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బొల్లు మల్లయ్య రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, గడిపల్లి శంకర్ మందమరి ఏరియా ప్రధాన కార్యదర్శి,గజ్జల దుర్గయ్య బిపిఏ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు,ఎస్ఎస్.పాండే,కొత్తూరు నారాయణ,గైని తిరుపతి,ఎస్.రాజు,జె. శ్రీనివాస్,బైరి సంపత్,ఎండి.అన్వర్, మాసాది గోపాల్ ఎర్రం వెంకటి తదితరులు పాల్గొన్నారు...

# డ్రైవర్ శంకర్ గౌడ్ మృతికి రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి

శంకర్ గౌడ్ మృతికి కారుకులైన

వారిపై చట్టపరిమైన చర్యలు తీసుకోవాలి

---విప్లవ కార్మిక సంఘాల డిమాండ్!




**బెల్లంపల్లి ఏప్రిల్ 24(అఖండ భూమి న్యూస్):** నర్సంపేట డిపో ప్రాంగణంలో గురువారం ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ పెట్రోల్ పోసుకుని ఆత్మహత్య కు ప్రయత్నం చేసిన విషయం తెలిసిందే, అయన గురువారం రాత్రి చికిత్స పొందుతూ మృతి చెందడం తీవ్ర విషాదాన్ని మిగిలించింది.కార్మికుల సమస్యల నేపథ్యంలో జరిగిన ఈ ఘటన ఇప్పుడు రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. శంకర్ గౌడ్ సుమారు 80 శాతం కాలిన గాయాలతో తీవ్ర స్థితిలో ఉండగా, వైద్యులు ఆయనకు అత్యవసర చికిత్స అందించారు.పరిస్థితి అత్యంత విషమంగా మారడంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రి నుండి హైదరాబాద్ కు తరలించే ప్రయత్నం చేశారు.అయితే నగరానికి చేరుకున్న అనంతరం ఆయన ప్రాణాలు కోల్పోయినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి.ఈ విషాద ఘటనతో ఆర్టీసీ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది ఇటువంటి దుర్ఘటన జరగడం చాలా బాధాకరము,32 డిమాండ్లతో కూడిన వినతి పత్రాలు గత నాలుగు నెలల నుండి సంబంధిత అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకుండా,ఆర్టీసీ కార్మికుల సమ్మెకు కారకులైనారు.గత టిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో ఆర్టీసీ కార్మికులు సుదీర్ఘ సమ్మె చేసిన సందర్భంలో 32 మంది ఆత్మహత్యకు పాల్పడినారు.గత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలే కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తున్నది. ఆర్టీసీ డ్రైవర్లు అలాగే కండక్టర్లు ఆత్మహత్యలకు ప్రయత్నం చేయకూడదని,హక్కుల సాధన కోసం పోరాటం చేయాల్సిన బాధ్యత ఉందని తెలియజేస్తున్నాం..ఆర్టీసీ కార్మికులు చేస్తున్న సమ్మెను నివారించే చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చొరవ తీసుకొని వారి డిమాండ్లను పరిష్కరించాలని విప్లవ కార్మిక సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాది.నర్సంపేట సంఘటన పునరావృత్తం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి గని కార్మిక సంఘం (ఎస్జీకేఎస్)రాష్ట్ర నాయకులు అంబాల మహేందర్,(టీయూసీఐ) రాష్ట్ర నాయకులు గోగర్ల శంకర్,(ఏఐఎఫ్టీయూ) రాష్ట్ర నాయకులు ఎం.పోశమల్లు,టీ యూ సీ ఐ బెల్లంపల్లి బాధ్యులు అడ్డూరి సంపత్ తదితరులు పాల్గొన్నారు...

# కష్టాలు తెలిసిన జూలూరి వెంకన్న నేత...!

నాయకత్వమే మనకు శ్రీరామరక్ష



**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** రాబోయే రోజుల్లో జరగనున్న చేనేత సహకార సంఘాల ఎన్నికలు మన నేతన్నల భవిష్యత్తును నిర్ణయించబోతున్నాయి..చేనేత అనేది కేవలం ఒక వృత్తి మాత్రమే కాదు, మన సంస్కృతి, మన జీవనాడి. అయితే, నేడు ఈ రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు అన్నీ ఇన్నీ కావు..ఈ పరిస్థితుల్లో, కేవలం పదవి కోసం ఆశపడే వారు కాకుండా, నేతన్నల కన్నీటి కథలు తెలిసిన వ్యక్తి, మగ్గం ముందు కూర్చున్నప్పుడు కలిగే వేదనను అర్థం చేసుకున్న వ్యక్తి నాయకత్వ పగ్గాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది..

**మనకు కావాల్సిన నాయకుడు ఎలా ఉండాలి...?**

చేనేత కార్మికుడి సమస్యల పరిష్కారం కేవలం ఆఫీసులో కూర్చుని సంతకాలు చేయడం వల్ల రాదు..క్షేత్రస్థాయిలో సమస్యలను ఎదుర్కొన్నవాడే, వాటికి సరైన పరిష్కారాన్ని చూపగలడు మనకు కావాల్సింది..అనుభవం దారాల ధరలు పెరిగినప్పుడు పడే ఆందోళన తెలిసిన వ్యక్తి జూలూరి వెంకన్న నేత..ఆయన మధ్యవర్తుల దోపిడీ నుంచి కార్మికుడిని రక్షించాలనే తపన ఉన్న వ్యక్తి,ఆధునిక డిజైన్లు, మార్కెటింగ్ సదుపాయాలను నేతన్నకు అందుబాటులోకి తెచ్చే సత్తా ఉన్న వ్యక్తి చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు - పరిష్కారం కావాల్సిన అంశాలు కొత్తగా ఎన్నికయ్యే నాయకత్వం ముందు ప్రధానంగా ఈ సమస్యలు ఉండాలి ముడి సరుకుల ధరల భారం నూలు, రంగులు మరియు ఇతర రసాయనాల ధరలు విపరీతంగా పెరగడంతో నేత కార్మికుడిపై ఆర్థిక భారం పడుతోంది..సహకార సంఘం ద్వారా సబ్సిడీ ధరలకే ముడి సరుకులు నేరుగా కార్మికులకు అందేలా చూడాలి..కష్టపడి నేసిన వస్త్రానికి సరైన ధర గిట్టడం లేదు..మధ్యవర్తులు లాభాలను దోచుకుంటుండగా, కష్టపడే నేతన్నకు మిగిలేది చిల్లర పైసలే. నేరుగా మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేసి, కార్మికుడికి పూర్తి లాభం చేకూరేలా చేయాలి..యంత్రాల వల్ల తయారయ్యే తక్కువ నాణ్యత గల వస్త్రాలతో చేనేత ఉత్పత్తులు పోటీ పడలేకపోతున్నాయి..చేనేత ఉత్పత్తులకు ప్రత్యేక బ్రాండింగ్, జియోగ్రాఫికల్ ఇండికేషన్ ట్యాగ్ లాభాలను ప్రతి ఇంటికి చేర్చాలి..నిరంతరం మగ్గం ముందు పనిచేసే నేతన్నలకు కంటి చూపు సమస్యలు, నడుము నొప్పులు సహజం..వారందరికీ కార్మిక బీమా,ఆరోగ్య సదుపాయాలు మరియు వృద్ధాప్యంలో గౌరవప్రదమైన పెన్షన్ సదుపాయం కల్పించేలా సంఘం కృషి చేయాలి. కొత్త తరం నేత పనికి దూరమవుతోంది..వారికి ఆధునిక డిజైనింగ్‌లో శిక్షణ ఇస్తూ, చేనేతను లాభసాటిగా మార్చడం ద్వారా యువతను ఈ వృత్తి వైపు ఆకర్షించాలి,పిలుపు - మన ఓటు, మన భవిష్యత్తు చేనేత సంఘం అంటే కేవలం ఒక సంస్థ కాదు, అది మన కుటుంబం. ఈ ఎన్నికల్లో ఓటు వేసే ముందు ఆలోచించండి..మాటలు చెప్పే వారికి ఓటు వేస్తారా? లేక మీ సమస్యను తన సమస్యగా భావించి, మీ కష్టాల్లో తోడుండే వారికి ఓటు వేస్తారా ? మన గొంతుకను ప్రభుత్వానికి వినిపించేలా,మన హక్కులను కాపాడేలా,నేతన్నల ఆత్మగౌరవాన్ని పెంచేలా పనిచేసే వ్యక్తిని ఎన్నుకోవడం మన బాధ్యత..చేనేత రంగాన్ని మళ్ళీ పూర్వ వైభవానికి తీసుకురావడానికి, కష్టాలు తెలిసిన జూలూరి వెంకన్న నేత ను గెలిపించుకుందాం,చేనేత కార్మికుల ఐక్యతయే మన బలం.

# ప్రతిభ రత్న అవార్డును అందుకున్న డాక్టర్ బాలు

హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో అవార్డు ప్రధానం..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ప్రతిభా రత్న టాలెంట్ అవార్డు 2026 ను శుక్రవారం హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో అందుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐవిఎఫ్ జాతీయ సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త,హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ నేషనల్ చైర్మన్ కొంపల్లి సత్యనారాయణ,నేషనల్ ఇన్ చార్జ్ బీరెల్లి చంద్రశేఖర్ గుప్త లు సంయుక్తంగా అందజేశారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీత డాక్టర్ బాలు మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి ఎల్లవేళలా కృషి చేస్తానని, మానవ జీవితానికి సార్థకత సేవా మార్గమే నని అన్నారు.తలసేమియా బాధిత చిన్నారుల ప్రాణాలను కాపాడడం కోసం మరిన్ని రక్త దాన శిబిరాలను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తామని అన్నారు.

# చండూరులో మోడల్ స్కూల్ విద్యా ప్రమాణాల పెంపే లక్ష్యం...!

బీసీ విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు నల్ల మధు యాదవ్

చండూరులో తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూరైనందుకు 'బీసీ విద్యార్థి పక్షాన' మునుగోడు ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు

చండూరుకు 'తెలంగాణ పబ్లిక్ స్కూల్' మంజూరు హర్షం వ్యక్తం చేసిన బీసీ విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు నల్ల మధు యాదవ్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ నల్లగొండ జిల్లా ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సహకారంతో నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మండల కేంద్రంలో ఆధునిక వసతులతో కూడిన తెలంగాణ పబ్లిక్ స్కూల్ మంజూర అయింది..అని నలగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు,ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు నల్ల మధు యాదవ్ మాట్లాడుతూ...మునుగోడు నియోజకవర్గంలో విద్య ప్రామాణాలు పెంచే లక్ష్యంతో ప్రతిష్టాత్మకంగా 'ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ' తరహాలో ఈ పాఠశాలను ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థి పక్షాన కోరారు,తెలంగాణ పబ్లిక్ స్కూల్లో అన్ని వసతులు కూడా ఉండాలి,బోధన క్రీడా ప్రాంగణం డిజిటల్ క్లాసెస్ మంచి ఆహారం అందించాలని కూడా బీసీ విద్యార్థి పక్షాన కోరడం జరిగింది, నల్లగొండ జిల్లాలో మునుగోడు,చండూరు,దేవరకొం,నల్లగొండ,దోమలపల్లి, నాగార్జునసాగర్,నకిరేకల్, మిర్యాలగూడ,నియోజకవర్గంలో 6 పాఠశాలలను ఎంపిక చేయడం పట్ల హర్ష వ్యక్తం చేశారు,వచ్చే సంవత్సరం లోపు పూర్తయ్యే విధంగా గవర్నమెంట్ చరవేగంగా పనులు పూర్తి చేయాలి బీసీ సంఘం కోరారు, అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# గొలుగొండలో ఘనంగా జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం

-గ్రామ స్వయం పాలనకు పంచాయతీరాజే పునాది: ఎంపీపీ మణికుమారి

-క్లాప్ మిత్రులకు సత్కారం.. 19 పంచాయతీలకు చెత్త సేకరణ బండ్ల పంపిణీ





**గొలుగొండ ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత వేడుకగా జరిగాయి. ఎంపీడీవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ మణికుమారి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ స్వయం పాలనకు, ప్రజల సాధికారతకు పంచాయతీరాజ్ శాఖ పటిష్టమైన పునాది వంటిదని ఆమె పేర్కొన్నారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం సిద్ధించాలంటే పంచాయతీలు బలోపేతం కావాలని, అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ వేడుకల్లో భాగంగా స్వచ్ఛతకు ప్రాధాన్యతనిస్తూ పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. మండలంలో పారిశుద్ధ్యం కోసం విశేషంగా శ్రమిస్తున్న ముగ్గురు క్లాప్ మిత్రులను అధికారులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. వారికి ప్రోత్సాహకంగా 5 కేజీల బియ్యాన్ని అందజేశారు. అలాగే మండలంలోని 19 గ్రామ పంచాయతీలకు పారిశుద్ధ్య నిర్వహణ నిమిత్తం ఒక్కోటి చొప్పున మొత్తం 19 మూడు చక్రాల చెత్త సేకరణ బండ్లను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. అనంతరం వివిధ శాఖల్లో బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ ఉత్తమ సేవలు అందిస్తున్న అధికారులను మరియు సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఎంఈఓ సత్యనారాయణ, ఏపీఎం కరుణానిధి, ఏపీవో సూర్యమణిలతో పాటు కార్యాలయ టైపిస్ట్, గుండుపాల పంచాయతీ సెక్రటరీలను శాలువాలు కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ పార్టీ ఉపాధ్యక్షులు అప్పలనాయుడు, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ రమేష్, జనసేన మండల అధ్యక్షులు దొరబాబు, డ్వాక్రా మహిళా సభ్యులు, క్లాప్ మిత్రులు మరియు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# జగ్గంపేట నియోజకవర్గం లోని 199 మందికి గ్రామ డోక్రా సంఘాల సహాయకులు(వి,వో,ఏ) మొబైల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా 70 వేల రూపాయలతో అందరికీ మొదటి నెల రీఛార్జ్





**కాకినాడ జిల్లా జగ్గంపేట ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** స్థానిక గోకవరం రోడ్ లోని లక్ష్మీ గణపతి ఫంక్షన్ హాల్ లో జగ్గంపేట నియోజకవర్గం లోని 4 మండలాల గ్రామ ద్వాక్రా సంఘ సహాయకులు (వి.వో ఏ,) లకు ప్రభుత్వం అందిస్తున్న మొబైల్ ఫోన్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు సభ్యులు, పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై వారి చేతుల మీదుగా 199 మందికి మొబైల్ ఫోన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాకు చాలీచాలని జీతాలతో మొబైల్ ఫోన్లురీఛార్జిచేసుకోలేకపోతున్నామని ఎమ్మెల్యేకు తెలియజేయగా ఆయన వెంటనే మంత్రి తో మాట్లాడి మొబైల్ ఫోన్ రీఛార్జ్ కి ఒక్కరికి సంవత్సరానికి ఒక్కొక్క సభ్యురాలికి 3600 ఖర్చవుతుందనిముఖ్యమంత్రితో మాట్లాడి వారికి అవకాశం ఉంటే రీఛార్జి సౌకర్యం కల్పించాలని కోరడం జరిగింది. అదేవిధంగా మొదటి నెల రీఛార్జి మొత్తం అందరికీ 70,000 రూపాయలు ఖర్చు అవుతుందని వెంటనే జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా అక్కడికక్కడే రీచార్జ్ చేయించడం జరిగింది. అనంతరం 34 మంది ఎస్సీ లబ్ధిదారులకు ప్రధానమంత్రి అను సుచిత్ జాతి అభ్యుదయ యోజన పథకం ద్వారా 39 లక్షల రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందించిన ఎమ్మెల్యే అనంతరం ఎమ్మెల్యేని ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగాలని ముఖ్యమంత్రిగా చంద్రబాబు పగ్గాలు చేపట్టిన వెంటనే ద్వాక్రా సంఘాలను పెట్టి ఆదుకున్నారని ఎనిమిది వేల రూపాయల చాలీచాలని జీతంతో మీరు జీవనం సాగిస్తున్నారని మీకు జీతం పెంచే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడతానని స్త్రీ పురుషులు సమానంగా ఏదో ఒక పని చేసుకుంటే ఆ దంపతులకు ఏ విధమైన ఇబ్బంది ఉండదని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, దేవరపల్లి మూర్తి, భూపాలపట్నం ప్రసాద్, పీలా మహేష్, నకిరేడ్డి సూర్యావతి, అల్లాడ అరుణకుమారి నాలుగు మండలాల ఏపీ ఎంలు, ఉమామహేశ్వరరావు, సన్యాసిరావు,జయంతి రాజు, వేదకుమారి తదితరులు పాల్గొన్నారు.

# యనమల రామకృష్ణుడిని పరామర్శించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్



**కాకినాడ జిల్లా జగ్గంపేట, తుని, ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో, మాజీ మంత్రివర్యులు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు యనమల రామకృష్ణుడు ఇటీవలే సభ్యులుగుండె సంబంధిత సమస్యతో యనమల రామకృష్ణుడు అస్వస్థతకు గురయ్యారు. హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యులు యాంజియోగ్రామ్ చేసి స్టెంట్ వేశారు. తేటగుంట ఆయన క్యాంప్ ఆఫీస్ లో యనమల విశ్రాంతి తీసుకుంటున్నారు. శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్, అమలాపురం ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు, టిడిపి రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, కాకినాడ మాజీ మేయర్ సుంకర పావని తిరుమల కుమార్, రాష్ట్ర కాపు జేసి నాయకులు ఆకుల రామకృష్ణ తదితరులు ఆయనను పరామర్శించి ఆరోగ్య విషయాలు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ మాట్లాడుతూ యనమల రామకృష్ణుడు త్వరగా కోలుకుని ప్రజలకు సేవ చేస్తారని "పార్టీకి సీనియర్ నేతగా యనమల సేవలు కీలకం, త్వరగా కోలుకుని ప్రజా క్షేత్రంలో యాక్టివ్ అవ్వాలి" అని ఆకాంక్షించారు. ఆయన వెంట జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు అనుకుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా గోపాల్



**తుగ్గలి ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** పెండేకల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి గోపాల్ ఉత్తమ పంచాయతీ కార్యదర్శిగా శుక్రవారం జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి ,జెడ్పి సీఈవో జీవీ రమణారెడ్డి, డిపిఓ భాస్కర్ ల చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలకు గాను పంచాయతీ కార్యదర్శి గోపాల్ కు ప్రతిష్ఠాత్మక అవార్డు ప్రదానం చేయబడింది. ఈ కార్యక్రమం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించబడగా, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, పారదర్శకంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నందుకు గోపాల్‌ను ఈ అవార్డు కోసం ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు. గ్రామంలో శుభ్రత, పచ్చదనం, తాగునీరు, పారిశుధ్యం వంటి అంశాల్లో ఆయన చేసిన కృషి విశేషమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ పాపిరెడ్డి మాట్లాడుతూ, గ్రామ స్థాయి అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు చేరువ చేయడంలో గోపాల్ వంటి అధికారులు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. అవార్డు అందుకున్న గోపాల్ మాట్లాడుతూ, తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధి కోసం ఇంకా మరింత కృషి చేస్తానని, ప్రజల సహకారంతో ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, సిబ్బంది గోపాల్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# వేసవి దృష్ట్యా జలకాలాటకు వలసంపేట ' జలపాతం' వద్దకు వెళ్ళవద్దని హెచ్చరిక

తహసీల్దార్ మురళీబాబు యువత కు హెచ్చరిక.




**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** పాఠశాలలు, కాలేజీలు సెలవుల నేపథ్యంలో ఈ వేసవి కాలంలో విద్యార్థులు, యువత ముఖ్యంగా వలసంపేట వంటి (వాటర్ ఫాల్స్) జలపాతం వంటి ప్రమాదకర ప్రదేశాలకు,కాలువలకు, గెడ్డల వద్దకు తమ పిల్లలను వెళ్లకుండా చూడాలని ఇందుకు పిల్లల తల్లిదండ్రులదే ప్రథమ బాధ్యత అని కొయ్యూరు తహసీల్దార్ మురళీబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు తహసీల్దార్ ఆదేశాల మేరకు కినపర్తి పంచాయితీ, వలసంపేట గ్రామం సమీపంలో ఉన్న గాదెగుమ్మి జలపాతం వద్ద స్థానిక విఆర్ ఓ గంగాభవాని శుక్రవారం ఇక్కడ ( వాటర్ ఫాల్స్) వలసంపేట జలపాతం వద్ద యువత జలపాతం లోనికి వెళ్లరాదని తెలుపుతూ ఉన్న హెచ్చరిక బోర్డు ను ఏర్పాటు చేసారు. వేసవి కాలం దృష్ట్యా వలసంపేట వంటి జలపాతం వద్ద దిగి లోతైన సుడిగుండం లో అంచనాలు తెలియని ఇక్కడ జలపాతం లోనికి దిగి యువకులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి తెచ్చుకోరాదని తహసీల్దార్ మురళీబాబు ఆదేశాలు జారీ చేసినట్టు వి ఆర్ ఓ గంగాభవాని ఈ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినట్టు ఈ ప్రకటనలో తెలిపారు. పిల్లలు తల్లిదండ్రులు ఈ హెచ్చరిక ను పరిగణనలోకి తీసుకుని తమ పిల్లలను వలసంపేట వంటి జలపాతం వద్దకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన చూసించారు.

# బాల్య వివాహ నిరోధక పోక్సో చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించండి

మహిళా పోలీసుల సమావేశంలో సి ఐ ఆదేశాలు.




**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని ఉన్న సచివాలయ పరిధిలో పనిచేస్తున్న మహిళా పోలీసులు విధిగా బాల్య వివాహ నిరోధక మరియు పోక్సో చట్టాలపై విస్తృతంగా గ్రామాల్లో సమావేశ పర్చి చైతన్యం కల్పించాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాసరావు, ఎస్ ఐ కిషోర్ వర్మ లు అన్నారు. కొయ్యూరు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో శుక్రవారం సి ఐ శ్రీనివాసరావు, ఎస్ ఐ కిషోర్ వర్మ ల ఆధ్వర్యంలో మండల పరిధిలో పనిచేస్తున్న మహిళా పోలీసులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వీరితో సి ఐ మాట్లాడుతూ మహిళా పోలీసులు వారి గ్రా పరిధిలో ప్రజలకు మహిళా పట్ల అమలు చేస్తున్న చట్టాలు, వాటిని ఈ విధంగా ఎదురూ కోవలనేదానిపై అవగాహన కల్పించారు. అలాగే మహిళపై జరిగే నేరాలు, బాల్య వివాహాలు, పోక్సో చట్టాలపై, వన్ స్టాప్ సెంటర్స (ఓఎస్ సి) సేవల వినియోగం, సైబర్ నేరాలపై అవగాహన, రోడ్డు భద్రతా నియమాలు, గంజాయి అక్రమ రవాణా మరియు నాటు సారా నియంత్రణ, ఐవీఆర్ఎస్ సర్వేపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. మహిళా పోలీసులకు గ్రామస్తులతో సమన్వయం చేసుకొని వారితో కలిసి విస్తృతంగా ప్రచారం చేయాలని సి ఐ శ్రీనివాసరావు, ఎస్ ఐ కిషోర్ వర్మ లు తెలిపారు.

# అభివృద్ధిలో బిహార్ వలస కూలీల కీలక పాత్ర...!

వేగవంతమైన పనులు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ చండూరు మండలం ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా మునుగోడు నియోజకవర్గ పరిధిలోని చండూరు మండలంలో స్థానిక కూలీల కొరత ఉన్న తరుణంలో, బిహార్ రాష్ట్రానికి చెందిన వలస కూలీలు జిల్లా ఆర్థికాభివృద్ధికి ఊతమిస్తున్నారు..వీరి రాకతో స్థానికంగా పనులు చాలా వేగవంతంగా సాగుతున్నాయి,రైస్ మిల్లులు, ఇటుక బట్టీలు మరియు వ్యవసాయ రంగాలలో బిహార్ కూలీల సహాయంతో పనులు వేగంగా జరుగుతున్నాయి..మిర్యాలగూడ, హాలియా వంటి ప్రాంతాలలో దాదాపు 20 వేల మందికి పైగా కూలీలు ఉపాధి, పొందుతున్నారువలస కూలీల పనితీరు, ముఖ్యంగా లోడింగ్ వంటి పనుల్లో వారు చూపిస్తున్న వేగం యజమానులను బాగా ఆకట్టుకుంటోంది,స్థానిక కూలీల కొరతను తీర్చడమే కాకుండా, అన్ని రకాల పనులు సకాలంలో పూర్తవడానికి వీరు ఎంతగానో దోహదపడుతున్నారు...

# మే 4న స్వీట్లు పంచుతాం..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్);** పశ్చిమ బెంగాల్ కృష్ణానగర్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మోదీ మాట్లాడారు. బెంగాల్ ఎన్నికల్లో భాజపా విజయం సాధిస్తుందని ప్రధాని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. మే 4న బెంగాల్‌లో మిఠాయిలు, ఝాల్ మురీ (మరమరాల స్నాక్) పంచుతామన్నారు. తాను ఇటీవల ఝాల్ మురీ తిన్నానని.. అయితే, ఆ ఘాటు మాత్రం టీఎంసీకి తగిలిందని ప్రధాని మోదీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

# అన్నవరం దేవస్థానం బోర్డు మెంబర్ గడ్డం బుజ్జికి శుభాకాంక్షలు

నర్సీపట్నం జనసేన పార్టీ సీనియర్ నాయకులు "అప్పన దొరబాబు "



**నర్సీపట్నం అనకాపల్లి జిల్లా ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం బోర్డు మెంబర్ గా ప్రమాణస్వీకారం చేస్తున్న జనసేన పార్టీ నాయకులు గడ్డం బుజ్జికి నర్సీపట్నం జనసేన పార్టీ సీనియర్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం గడ్డం బుజ్జిని ఎన్ ఎస్ జి అప్పన దొరబాబు బృందం కలిసి సాలువాతో సత్కరించి బొకేను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టించి పార్టీ అభివృద్ధి కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికి జనసేన పార్టీ ఉన్నత స్థానం కల్పిస్తుందన్నారు అలాగే రానున్న కాలంలో గడ్డం బుజ్జి మరింత ఉన్నత పదవులను అలంకరించాలని ఆకాంక్షించారు. అనంతరం బోర్డు ప్రమాణ స్వీకారం కార్యక్రమాలు పాల్గొని ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టౌన్ పార్టీ అధ్యక్షుడు అద్దేపల్లి గణేష్ అప్పన సురేష్ బాబు పాల్గొన్నారు

# సత్యసాయి బోధనలు నేటి సమాజానికి ఆదర్శం

డాక్టర్ విజయసాయికుమార్




**అనంతపురం ( ఎబి నెట్వర్క్ ) ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి బోధనలు నేటి సమాజానికి ఆదర్శమని వారు చేసిన సేవా కార్యక్రమాలను స్ఫూర్తిగా తీసుకొని ఎంతోమంది ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ముఖ్యంగా 158 దేశాల్లో స్వామివారిని స్ఫూర్తిగాతీసుకొని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తారని గురు జ్యోతిష్యాలయం బాబా భక్తులు నంద్యాల రఘునాథ్ గురూజీ అన్నారులి ఈ దినం భగవాన్ సత్యసాయిబాబా వారి 16 పుణ్య తిథి సందర్భంగా సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వృద్ధాశ్రమాలలో నారాయణ సేవ పేరున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 800 మందికి అన్న ప్రసాదాని అందించి ఆకలి తీర్చారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర నరేష్ విజయభాస్కర్ రాజు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

# సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా శుక్రవారం శుభంకరిఅమ్మవారి ఒడి బియ్యం కార్యక్రమం





**అనంతపురం ( ఎబి నెట్వర్క్ ) ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** 54 శుక్రవారం జరగనున్న ఒడిబియ్యం కార్యక్రమం అరవ వారం బుక్కరాయసముద్రం ముసలమ్మ దేవి దేవాలయంలో ఘనంగా జరిగింది పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని లలితా సహస్రనామ పారాయణం నిమ్మకాయ , కూష్మాండ దీపాలతో పూజ ఖడ్గమాల మొదలగు పూజలు నిర్వహించారు. అనంతరం అష్టమి రోజున విశేషం గా ముసలమ్మకు ఒడి బియ్యం పెట్టినారు. ఒడి బియ్యం జరగని ఇద్దరు మహిళలకు ఓడి బియ్యం కార్యక్రమం నిర్వహించారు 54 వారాలకు ఆర్థిక సహాయాన్ని శ్రీమతి రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం అందిస్తున్నారు .ఆలయ నిర్వాకులు సుశీలమ్మ అమ్మ వారి కార్యక్రమాన్ని శాస్తోతంగా నిర్వహించినారనీ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవకర్త రుక్మిణి ,సాయి ట్రస్ట్ బృందంరాఘవేంద్ర,నరేష్ ,భువన ,డా నవజ్యోతి ,పల్లవి , పద్మ ,శ్రీదేవి అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు

## ఎఎల్ పూరంలో ఘనంగా సత్యసాయి ఆరాధన మహోత్సవం

-ఎండల వేళ బాటసారులకు మజ్జిగ పంపిణీ.. భక్తులకు పులిహోర ప్రసాదం అందజేత



**గొలుగొండ ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** గొలుగొండ మండలం ఏ.ఎల్.పురంలో భగవాన్ శ్రీ సత్యసాయిబాబా వారి ఆరాధన మహోత్సవాన్ని పురస్కరించుకుని సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని బాటసారుల దాహార్తిని తీర్చేందుకు సేవాసమితి సభ్యులు సుమారు 120 లీటర్ల చల్లని మజ్జిగను పంపిణీ చేశారు. అదేవిధంగా భక్తులకు రుచికరమైన పులిహోర ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సేవాదళ్ సభ్యులు భక్తిశ్రద్ధలతో పాల్గొని సేవలందించారు. భగవాన్ బాబా బోధించిన నిస్వార్థ సేవా మార్గంలో ముందుకు సాగుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలు ఎమ్మెల్యే,గిత్త.జయసూర్య పిలుపు....!!



**నందికొట్కూరు ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** తెలుగదేశం పార్టీకీ కార్యకర్తలే పట్టుకొమ్మలని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య అన్నారు.నంద్యాల జిల్లా,నందికొట్కూరు నియోజకవర్గం, పగిడ్యాల మండలం,పగిడ్యాల గ్రామంలో టి.డి.పి నాయకులు పుల్యాల.రాజశేఖర్ రెడ్డి స్వగృహంలో కార్యకర్తల సమన్వయ సమావేశం నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతి సంక్షేమ పథకాన్ని నాయకులు,కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.రానున్న ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించడానికి తీసుకోవాల్సిన వ్యూహాలపై సమగ్రంగా చర్చ జరిగింది.గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు పార్టీ బలోపేతానికి చర్యలు చేపట్టాలని నాయకులు పిలుపు ఎమ్మెల్యే నిచ్చారు.ప్రతి కార్యకర్త ప్రజలతో సన్నిహితంగా ఉండి ప్రభుత్వ పథకాలు,పార్టీ విధానాలను ప్రజలకు చేరవేయాలని సూచించారు.అభ్యర్థుల ఎంపికలో పారదర్శకత పాటిస్తూ,ప్రజలకు సేవ చేయగల నాయకులను ముందుకు తేవాలని నిర్ణయించారు.అలాగే ఎన్నికల సమయంలో క్రమశిక్షణతో పనిచేస్తూ పార్టీ ప్రతిష్టను నిలబెట్టాలని సూచించారు.అనంతరం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సహాయనిధి సీ.ఎం.ఆర్.ఎఫ్ ద్వారా బీరవోలు గ్రామానికి చెందిన హేమలతకి రూ.24000/-మంజూరైన చెక్కును కూటమి నాయకులతో కలిసి పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టి.డి.పి మండల కన్వీనర్ పలుచాని.మహేశ్వర్ రెడ్డి,మండల గ్రామ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,తదితరుల పాల్గొనడం జరిగింది.

## ప్రజా సమస్యలు వెంటనే పరిష్కరించాలి అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గిత్త...!!



**నందికొట్కూరు ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా,నందికొట్కూరు నియోజకవర్గం శుక్రవారం రోజు పగిడ్యాల మండల కేంద్రంలోని మండల తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక'(గ్రీవెన్స్) కార్యక్రమాన్ని నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త.జయసూర్య నిర్వహించారు.పగిడ్యాల మండల నలుమూలల నుండి వచ్చిన ప్రజలు పలు సమస్యలపై వినతి పత్రాలను ఎమ్మెల్యేకి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించి,వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజలు తమ సమస్యల నిమిత్తం కార్యాలయాలకు వచ్చినప్పుడు అధికారులు సానుకూలంగా స్పందించి,పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు.మీ నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పగిడ్యాల మండల అభివృద్ధి లక్ష్యంగా,మీ సమస్యల పరిష్కారానికి నిరంతరం శ్రమిస్తూనే ఉంటాను అని ఎమ్మెల్యే గిత్త.జయసూర్య అన్నారు.

## చెరుకుపల్లి మండలం స్వచ్ఛ రథం ఆపరేటర్ గా ఎంపికైన

ఉల్లం గుంట్ల . వెంకటకృష్ణ.

ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని.



**(రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి సిహెచ్ రాంబాబు చెరుకుపల్లి. ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉత్తమ స్వచ్ఛ రథం ఆపరేటర్గా గౌరవప్రదంగా ఉల్లం గుంట్ల వెంకటకృష్ణ కు అవార్డు లభించడం గొప్ప విషయం. చెరుకుపల్లి మండలం స్వచ్ఛ రథం ఆపరేటర్గా ఎంపికైన ఆయనకు పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు వెంకటకృష్ణ, జిల్లా పరిషత్ సీఈవో జ్యోతి బసు, చైర్పర్సన్ హెన్రి క్రిస్టినా నాగారి చేతులమీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా చెరుకుపల్లి ఎంపీపీ మత్తి దివాకర రత్న ప్రసాద్, జడ్పిటిసి పావని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని, ఇతర ఉద్యోగస్తులు, నాయకులు ఉల్లం గుంట్ల వెంకటకృష్ణ కు అభినందనలు తెలిపారు. ఆయన స్వచ్ఛతా కార్యక్రమాల్లో చూపిన అంకితభావం ప్రశంసనీయం. గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛ రథం కార్యక్రమం విజయవంతం చేసిన ఆయన ప్రయత్నాలు జిల్లావ్యాప్తంగా మార్గదర్శకంగా నిలుస్తాయి. స్వచ్ఛ రథం కార్యక్రమం స్వచ్ఛ రథం అనేది ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో చెత్తా సేకరణ, విభజన, రీసైక్లింగ్ను ప్రోత్సహించే వినూత్న కార్యక్రమం. ఈ కార్యక్రమం ద్వారా తడి, పొడి చెత్తను వేరు చేసి పరిశుభ్ర గ్రామాలు నిర్మించడం లక్ష్యం గా ఉండాలని అన్నారు.ఉల్లం గుంట్ల వెంకటకృష్ణ గారి ప్రయత్నాలు మరిన్ని గ్రామాలకు స్ఫూర్తిగా మారాలి అన్నారు.

## నాదెండ్ల ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా షేక్ మహమ్మద్ హుస్సేన్ నియామకం



**చిలకలూరిపేట ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** నాదెండ్ల తహశీల్దార్ వై.వి.బి. కుటుంబ రావు మే 4, 2026 వరకు సెలవులో ఉండటంతో, ఆయన స్థానంలో చిలకలూరిపేట తహశీల్దార్ షేక్ మహమ్మద్ హుస్సేన్‌ను నాదెండ్ల ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా నియమించారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేయగా, షేక్ మహమ్మద్ హుస్సేన్ త్వరలోనే బాధ్యతలు చేపట్టనున్నారు

## వ్యవసాయ రంగం డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నందికొట్కూరు పట్టణంలో ఏప్రిల్ 27వ తేదీన ఒక్క రోజు సంపూర్ణ బందుకు పిలుపు...!!

రైతు సంక్షేమమే... మా లక్ష్యం...డీలర్ల అసోసియేషన్....!!

వ్యవసాయ రంగ సమస్యలపై డీలర్ల సంఘం ఆధ్వర్యంలో గట్టి నిరసన...!!

జాతీయ స్థాయి సంఘంల యొక్క ఆదేశాల మేరకు బందుకు పిలుపు....!!

సబ్ డివిజన్ పరిధిలో ఉన్న ఎరువులు,పురుగు మందులు,విత్తనలు షాపులు డీలర్లు స్వచ్ఛందంగా బంద్...!!

వ్యవసాయ రంగంలో పెరుగుతున్న సమస్యలు,డీలర్లకు ఎదురవుతున్న సమస్యలు,రైతు సంక్షేమం కోసం బందుకు పిలుపు....!!

శాంతి యుతంగా,క్రమశిక్షణగా,ప్రజాస్వామ్యంగా పద్ధతిలో సంపూర్ణ బందుకు పిలుపు....!!

ఫెర్టిలైజర్స్,పెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల.గౌరీశ్వర నాయుడు...!!




**నందికొట్కూరు ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని వ్యవసాయ డీలర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన (సోమవారం) నాడు సంపూర్ణ బంధుకు పిలుపు నిచ్చారు.వ్యవసాయ రంగానికి సంబంధించిన కీలక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే లక్ష్యంతో నందికొట్కూరు సబ్-డివిజన్ వ్యాప్తంగా ఏప్రిల్ 27వ తేదీన (సోమవారం) నాడు ఒకరోజు సంపూర్ణ బంద్ నిర్వహించనున్నట్లు ది.ఫర్టిలైజర్స్,పెస్టిసైడ్స్ అండ్ సీడ్ డీలర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జుల.గౌరీశ్వర నాయుడు తెలిపారు.రైతు సంక్షేమమే మా లక్ష్యం-వ్యవసాయ రంగ సుస్థిరత కోసం మా పోరాటం అని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్ర మరియు జాతీయ స్థాయి సంఘాల పిలుపు మేరకు ఈ బంద్ చేపడుతున్నామని,ఇందులో భాగంగా నందికొట్కూరు సబ్-డివిజన్ పరిధిలోని ఎరువులు,పురుగు మందులు,విత్తనాల దుకాణాలన్నీ స్వచ్ఛందంగా మూసివేయబడతాయని పేర్కొన్నారు.వ్యవసాయ రంగంలో పెరుగుతున్న సమస్యలు,డీలర్లకు ఎదురవుతున్న ఇబ్బందులు,రైతుల సంక్షేమానికి సంబంధించిన కీలక అంశాలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడమే ఈ నిరసన ప్రధాన ఉద్దేశమని ఆయన వివరించారు.ఈ బంద్ రైతు భవిష్యత్తు కోసం చేపడుతున్న బాధ్యతాయుతమైన చర్యగా అభివర్ణించారు.ఈ సందర్భంగా,రాబోయే బంద్‌కు సంబంధించి సంబంధిత ప్రభుత్వ అధికారులకు వినతి పత్రాలు కూడా అందజేయబడినట్లు ఆయన తెలిపారు.అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (రెగ్యులర్),నందికొట్కూరుకి,అలాగే నందికొట్కూరు, పగిడ్యాల,మిడ్తూర్ మరియు జూపాడు బంగ్లా మండల వ్యవసాయ అధికారులకు డీలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు వినతి పత్రాలు సమర్పించి,బంద్‌కు సంబంధించిన విషయాలను వివరించారు.శాంతియుతంగా,క్రమశిక్షణతో,ప్రజాస్వామ్య పద్ధతిలోనే నిరసన కొనసాగుతుంది అని ఆయన హామీ ఇచ్చారు.చట్టానికి,శాంతి భద్రతలకు ఎటువంటి భంగం కలగకుండా,ప్రభుత్వ ఆస్తులకు నష్టం కలగకుండా అసోసియేషన్ పూర్తి బాధ్యతతో వ్యవహరిస్తుందని తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని,అవసరమైన సేవలను అందించేందుకు సిద్ధంగా ఉంటామని స్పష్టం చేశారు.ఈ బంద్ కార్యక్రమం విజయవంతం కావడానికి ప్రభుత్వ అధికారులు,పోలీస్ శాఖ,రైతులు మరియు ప్రజల సహకారం అందించాలని డీలర్స్ అసోసియేషన్ తరఫున విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ రంగం అసోసియేషన్ కమిటీ,మెంబర్స్ మరియు విత్తనాలు,పురుగు మందులు,ఎరువులు షాపుల డీలర్స్,తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అన్నవరం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన పాలచర్ల నాగేంద్ర చౌదరి

వందలాదికారులతో వేలాది మందితో జగ్గంపేట నుండి అన్నవరం వరకు భారీ ర్యాలీగా బయలుదేరి వెళ్లిన పాలచర్ల నాగేంద్ర చౌదరి





**కాకినాడ జిల్లా జగ్గంపేట, అన్నవరం ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** అన్నవరం దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి సభ్యులుగా జగ్గంపేట గ్రామానికి చెందిన పాలచర్ల నాగేంద్ర చౌదరి ప్రమాణస్వీకారం మహోత్సవానికి జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల టిడిపి జనసేన బిజెపి కుటమి నాయకులు ఉదయం 9 గంటలకు స్థానిక రావులమ్మ తల్లి ఆలయం వద్దకు చేరుకున్నారు. జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, పాలచర్ల నాగేంద్ర చౌదరి రావులమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అక్కడనుండి వందలాది కార్లతో మహిళా భక్తుల బస్సులతో బయలుదేరి అన్నవరం చేరుకున్నారు. అన్నవరం ఈవో నూతన ధర్మకర్తల మండలి సభ్యులందరితో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, పిఠాపురం టిడిపి ఇన్చార్జి ఎస్వీఎస్ వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ అన్నవరం దేవస్థానం నూతన ధర్మకర్త లందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నవరం దేవస్థానం చాలా విశిష్టత కలిగిన దేవస్థానం అని ఈ దేవస్థానం ఏర్పడిన విధానం పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఆలయ పవిత్రతను కాపాడుతూ వచ్చిన భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఎక్కడ ఆలయ పవిత్రతకు భంగం కలిగిన ఉపేక్షించనని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. అన్నవరం గిరిప్రదక్షిణ ఎంతో వైభవంగా నిర్వహించడం జరుగుతుందని మీ అందరి ఆధ్వర్యంలో మరింత ఘనంగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, కోర్పు లచ్చయ్య దొర, ఎస్వీఎస్ అప్పలరాజు, కందుల చిట్టిబాబు,జీనుమణి బాబు, కొత్త కొండబాబు, పిల్లా చంటిబాబు, దాసరి తమ్మన్న దొర, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించిన

స్టేట్ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొండ్రు మరిడియ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల గునుపూడి గ్రామానికి చెందిన కొండ్రు మరిడియా రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ శుక్రవారం అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గం మాడుగుల మాద కొండమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో గల మాడుగుల ఎస్సీ కార్పొరేషన్ షాపింగ్ కాంప్లెక్స్ ప్రారంభించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల నిరుద్యోగ యువత యువకులకు నూతన వ్యాపార ప్రారంభించుటకు కార్పొరేషన్ షాపింగ్ కాంప్లెక్స్ ను తక్కువ రెంటకు ఇచ్చి నిరుద్యోగులను ప్రోత్సహించడం జరుగుతుందని ఈ యొక్క అవకాశాన్ని వెనుకబడిన వర్గాల యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో డి ఈ సత్య పద్మ డైరెక్టర్ గణేష్ నాగభూషణం మాద కొండమ్మ ఆలయ చైర్మన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## వరి కోత యంత్రాలకు డీజిల్ కొరత లేకుండా చూడండి,అధికారులను కోరిన ఎమ్మెల్యే బండారు





**ఆలమూరు,ఏప్రియల్ 24(అఖండ భూమి న్యూస్):** డీజిల్ కొరత వరి కోత యంత్రాలకు లేకుండా చూడాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అధికారులను కోరారు. నియోజవర్గం పరిధిలో ఆలమూరు, కొత్తపేట, రావులపాలెం,ఆత్రేయపురం మండలాల్లో వరి కోతులు ముమ్మరంగా సాగుతున్నాయి. అయితే ప్రస్తుతం పెట్రోల్ బంకుల వద్ద డీజిల్ కొరత పేరుతో వరి కోత యంత్రాలకు అంతరాయం కలుగుతుందని వరి రైతులు ఎమ్మెల్యే దృష్టి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శుక్రవారం జిల్లా కలెక్టర్, జిల్లా సివిల్ సప్లై అధికారులతో పాటు నాలుగు మండలాల తాసిల్దారులకు ఫోన్ చేసారు.సంబంధిత బంకుల ద్వారా ఆ వరి కోత యంత్రాలకు అవసరమైన డీజీల్‌ను అందించాలని సూచించారు.అవసరమైతే క్షేత్రస్థాయిలో అంటే సంబంధిత విఆర్ఓ లను బంకుల వద్ద పరివేక్షణకు పెట్టి రైతులకు ప్రస్తుత ఎంతో అవసరమైన ఈ డీజిల్ సరఫరా చేయాలని సూచించారు.

## పంచాయతీరాజ్ లో నవశకం ప్రజల భాగస్వామ్యంతో సుపరిపాలన

ఎంపీడీవో జీవిడి ప్రసాద్.








**కొయ్యూరు, అల్లూరి జిల్లా ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** పంచాయితీరాజ్ లో నవశకం మొదలైంది. మారుతున్న కాలానికి అనుగుణంగా పంచాయితీరాజ్ లోను మార్పులు చోటు చేసుకుంటున్నాయని ఎంపీడీవో జీవిడి ప్రసాద్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బడుగు రమేష్ బాబు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన పంచాయితీరాజ్ వ్యవస్థ తీరు, స్వయం సమృద్ధి సాధించే దిశగా అడుగులు, ప్రజల భాగస్వామ్యం సుపరిపాలన అనే అంశాలపై కార్యదర్శులకు ప్రభుత్వం రూపొందిస్తున్న వాటిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ రమేష్ బాబు మాట్లాడుతూ ప్రజలకు పల్లెల్లోని ప్రజలకు ఆదాయం , జీవన ప్రమాణాలు పెంచే విధంగా ప్రణాళికలు రూపొందించాలని వి ఆర్ పి లు,ఇతర ఉద్యోగులకు తెలిపారు. అనంతరం ఎంపీడీవో ప్రసాద్ రాజ్యాంగ దినోత్సవ ఆవిష్కరణ పై మాట్లాడారు. గ్రామల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పడాలని అన్నారు.ఈ సమావేశంలో ఏ పి ఓ అప్పలరాజు, పరిపాలన అధికారి బాల మురళీకృష్ణ, సీనియర్ అసిస్టెంట్ పలువురు సిబ్బంది వి ఆర్ పి లు పాల్గొన్నారు.

అఖండ భూమి

శనివారం 25-04-2026

# సింగపూర్ లో 4 వ రోజు కొనసాగుతున్న మంత్రుల బృందం శిక్షణ కార్యక్రమం






నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు నంద్యాల జిల్లా ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):సింగపూర్ ప్రభుత్వం ఆధునిక ప్రజాస్వామ్యంలో అవలంబిస్తున్న అభివృద్ధి, పారిశ్రామిక, సాంకేతిక, పర్యావరణ అనుకూల విధానాలను అధ్యయనం చేస్తున్న మంత్రులు సింగపూర్ లోని పరిస్థితులపై మంత్రులకు సమగ్రంగా వివరించిన సింగపూర్ పీఎంవో మాజీ మంత్రి మిస్టర్ లిమ్ స్వీ సే దేశ ప్రయోజనాలే కాకుండా, సమాజంలోని ప్రతి ఒక్కరిని కలుపుకుంటూ సాగే సమష్టి ప్రయాణ ('»Nation Firstµµµ to »»We first) పరిణామం, ప్రజలు, ప్రభుత్వ ఒ ప్రైవేట్ రంగాలు సమన్వయంతో పనిచేయడం, దీర్ఘకాలిక అభివృద్ధి & నిజాయితీ ద్వారా ప్రజల్లో విశ్వసనీయతను నిర్మించడం, నియోజకవర్గ స్థాయిలో స్పందన, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలు, స్థానిక సమస్యలను త్వరగా గుర్తించి, పరిష్కరించే వ్యవస్థలను బలోపేతం చేయడం వంటి అంశాల పై చర్చ సింగపూర్ అవలంబిస్తున్న విధానాలు రాష్ట్రంలో అమలులో సాధ్యసాధ్యాలపై అధ్యయనం చేస్తున్న మంత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు అచ్చెన్నాయుడు, బి.సి. జనార్దన్ రెడ్డి, వంగలపూడి అనిత, సత్యకుమార్ యాదవ్, అనగాని సత్యప్రసాద్

## శ్రీశైల మండలంలో జనగణన 2027 శిక్షణ రెండో బ్యాచ్ విజయవంతం







**శ్రీశైలం అఖండ భూమి న్యూస్ ఏప్రిల్ 23 :** శ్రీశైలం మండలంలో జనగణన-2027 కార్యక్రమానికి సంబంధించిన రెండో దశ శిక్షణ విజయవంతంగా పూర్తైంది. తహసీల్దార్ శ్రీనివాసులు మరియు సెన్సస్ చార్జ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లు పాల్గొన్నారు. ఈ శిక్షణలో జనగణన ప్రక్రియ, డేటా సేకరణ విధానం, సాంకేతిక అంశాలపై అధికారులు పాల్గొన్న వారికి సమగ్ర అవగాహన కల్పించారు. భవిష్యత్‌లో ఖచ్చితమైన మరియు పారదర్శకమైన జనగణన నిర్వహణకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు. శిక్షణ అనంతరం పాల్గొన్న వారితో .ఈ కార్యక్రమం శ్రీశైలం మండలంలో తహసిల్దార్ వారి ఆధ్వర్యంలో జనగణన-2027 పనులను సమర్థవంతంగా నిర్వహించేందుకు కీలకంగా మారబోతుందని తహసిల్దార్ తెలిపారు.

## స్వీయ గణన గడువు ఈ నెలాఖరు వరకే. తహసిల్దార్ నాగమల్లేశ్వరరావు



**మాచవరం ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్) :** మన రాష్ట్రంలో జనాభా గనన 2027 కార్యక్రమంలో భాగంగా మొదట దశగా ఇండ్ల జాబితా ,ఇండ్ల గణన ప్రక్రియ ప్రారంభమైందని మాచవరం మండలం తాసిల్దార్ నాగమల్లేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం స్వీయ గణన సదుపాయాన్ని కల్పించిందని ప్రజలు ఈ అవకాశాన్ని కల్పించిందన్నారు హ్ట్జాం://ఒవ.ఎవఅంబం.న్రశీజ.అఅ వెబ్సైట్ ద్వారా నేరుగా మీ మొబైల్ నుంచి మీ ఇంటికి సంబంధించిన వివరాలను స్వీయ గణన ద్వారా నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఇలా నమోదు చేసుకునేందుకు ఈనెల 30వ తేదీ వరకే గడువు ఉందని ప్రజలు గమనించాలన్నారు అనంతరం మే ఒకటో తేదీన శిక్షణ పొందిన ఎనిమినేటర్లు సూపర్వైజర్లు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి వారి యొక్క వివరాలను సేకరిస్తారన్నారు

## శ్రీశైల దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు





**శ్రీశైలం అఖండ భూమి న్యూస్ ఏప్రిల్ 23 :** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో నృత్యాంజలి కూచిపూడి కళా నిలయం, హైదరాబాద్ వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో శ్రీ విఘ్నరాజం భజే, ఆనందనర్తన గణపతిం, శివస్తుతి, మూషికవాహన, జతిస్వరం, శివతాండవం తదితర గీతాలకు హర్షిత, ధరణి, సహస్ర, సంహిత, వైష్ణవి, కీర్తి తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## 30 వ తేదీన నరసింహ జయంతి మరియు మే 1 స్వాతి వేడుకలు



**నంద్యాల జిల్లా బ్యూరో ఇంచార్జి మధు బనగానపల్లె ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్):** నంద్యాల జిల్లా బనగానపల్లె మండలంలోని పట్టణ శివారులో భానుముక్కల గ్రామము, రవ్వలకొండ లో వెలసిన, శ్రీ శ్రీ శ్రీ చెంచులక్ష్మి సమేత పావన నరసింహ స్వామి దేవస్థానము నందు, 30 వ తారీఖున నరసింహ జయంతి మరియు మే 1న స్వాతి వేడుకలు జరుగునని దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు, ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు, ధర్మకర్త, నిర్మాణ కర్త, విశ్వహిందూ పరిషత్ ప్రచారకులు మరియు ప్రధాన అర్చకులు అయినటువంటి బాలిశెట్టి పావన నరసింహ మూర్తి విలేకరుల సమావేశంలో తెలియజేశారు. కావున భక్తులందరూ, ఈ అవకాశాన్ని, వినియోగించుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ దేవస్థానం యొక్క ప్రత్యేకత, నవ నారసింహాలు మరియు నవగ్రహాలు, కృష్ణుడు, స్వయంభు విఘ్నేశ్వర శివలింగము,పుట్టుశిల, పుట్ట, నాగులు,వ్యవస్థాపక అధ్యక్షుని అమ్మగారు మొదలగు విగ్రహాలు ఉన్నాయని, ఆయన తెలియజేశారు. ఈ దేవాలయంలో ఉండి లేదు, దక్షిణ లేదు, మరియు చందాలు లేవు. కళ్యాణమండపం కూడా మొదలు పెట్టడం జరిగినది. ఈ కళ్యాణ మండపంలో ఎవరు వచ్చినా కూడా ఎటువంటి డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదు. వచ్చి పెళ్లిళ్లు చేసుకొని పోవచ్చు, అని విలేకర్ల సమావేశంలోమూర్తి తెలియజేశారు.

## రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా శ్రీను జన్మదిన వేడుకలు




**పుల్లల చెరువు అఖండ భూమి ఏప్రిల్ 24 న్యూస్ :** యర్రగొండపాలెం పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఒంగోలు పార్లమెంట్ ఐటీడీపీ అధ్యక్షులు, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నక్కా శ్రీను జన్మదిన వేడుకలు వారి మిత్ర బృందం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నక్కా శ్రీను కు శాలువ వేసి ఘనంగా సత్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు , పుల్లలచెరువు మండల టీడీపీ అధ్యక్షులు పోట్ల గోవిందు , టీడీపీ సీనియర్ నాయకులు కామేపల్లి వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్యదర్శి శనగ వెంకటేశ్వరరెడ్డి , బోడిరెడ్డి , ఆనంద్ , చిన్న, పవన్, యల్లయ్య తదితరులు పాల్గొన్నారు...

## ఎంఎన్ డీకే పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారులి

కరెస్పాండంట్ వేములు. వీరయ్య



**పుల్లల చెరువు అఖండ భూమి ఏప్రిల్ 24 న్యూస్ :** పుల్లలచెరువులోని ఎంఎన్ డీకే పాఠశాల వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల కరెస్పాండంట్ వేములు. వీరయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే ధ్యేయమన్నారు. 2015 లో ఏర్పాటైన ఈ పాఠశాలను ఆదరిస్తున్న తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థుల లక్ష్యానికి అనుగుణంగా పనిచేస్తున్నామని అన్నారు. అనంతరం ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులు సాధించిన విజయాలను, ప్రగతి నివేదికలను వినిపించారు. అద్యంతం సందడిగా జరిగిన వేడుకల్లో పాఠశాల విద్యార్థులు డాన్స్ చేసి సందడి చేశారు. అమ్మపాడే జోలపాట అంటూ చేసిన చిన్నారుల నాట్య ప్రదర్శన తల్లిదండ్రులను ఆకట్టుకుంది. పాఠశాల సిబ్బంది, వివిధ గ్రామాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## లింగంపేట ప్రసన్నాంజనేయస్వామి ఆలయానికి విద్యుత్ సామగ్రి విరాళం

రూ.18 వేల విలువైన కరెంట్ సామాన్లు అందజేసిన కామాక్షి విశ్వబ్రాహ్మణ వడ్రంగి పనివాళ్ల సంఘం



**గొలుగొండ ఏప్రిల్ 24. (అఖండ భూమి న్యూస్) :** గొలుగొండ మండలం లింగంపేట గ్రామంలోని శ్రీనూకాలమ్మ గుడి ముఖద్వారం వద్ద ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయానికి శ్రీకామాక్షి విశ్వబ్రాహ్మణ వడ్రంగి పనివాళ్ల సంఘం ఆధ్వర్యంలో రూ.18 వేల విలువైన కరెంట్ సామగ్రిని విరాళంగా అందజేశారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తూ ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తామరపల్లి శివ, వంగ నాగేశ్వరరావు, బర్నీకుల వరహాలు, వింజరపు వీరబాబు, శ్రీశైల శివ ప్రసాద్, దిగుమూర్తి రమేష్, దిమిలి ఆనందం, గొల్తి తాతాజీ, బర్ణికుల మణికంఠ తదితరులు పాల్గొన్నారు. సంఘం సేవాభావానికి చేబోలు మల్లేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే లింగంపేట గ్రామ ప్రజలు, ఏఎల్పురం కార్పెంటర్ సంఘ సభ్యులు మరియు దాతలను అభినందించారు.

## నాతవరంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు

పంచాయతీ కార్యదర్శి శేఖర్



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం ఏప్రిల్ 24 అఖండ భూమి న్యూస్ :** అనకాపల్లి జిల్లా నాతవరం గ్రామపంచాయతీ వద్ద శుక్రవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం గ్రామ పంచాయతీ కార్యదర్శి శేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు ఆయన మాట్లాడుతూ గ్రామమే దేశానికి వెన్నుముక గ్రామాలు అభివృద్ధి చెందుతేనే రాష్ట్రం దేశం సుభిక్షంగా ఉంటాయని అందువలన గ్రామపంచాయతీ దినోత్సవాలు జరుపుకోవాలని వాటి వలన గ్రామాల అభివృద్ధి సంక్షేమం లో ఉంటాయని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో నాతవరం కోపరేటివ్ బ్యాంక్ సొసైటీ అధ్యక్షులు అప్పిరెడ్డి మాణిక్యం మండల ఐటీడీపీ కన్వీనర్ శెట్టి గోపి తెలుగుదేశం పార్టీ నాతవరం గ్రామ అధ్యక్షులు పైల సూరిబాబు తెలుగుదేశం పార్టీ యువజన విభాగం మాజీ అధ్యక్షులు శెట్టిలోవ మాజీ ఎంపీటీసీ బంగారు సూరిబాబు పిన్ని రెడ్డి జోగారావు గొల్లు రాంబాబు చింతకాయల శ్రీను పిన్ని రెడ్డి శ్రీను గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## దొంతి కుర్రు లో ఘనంగా ముఖద్వారా వార్షికోత్సవం



**కాట్రేనికోన ఏప్రిల్ 24 అఖండ భూమి న్యూస్ :** దొంతి కుర్రు గ్రామంలో గ్రామ దేవత ఆలయం మొత్తం ఏర్పాటు చేసిన ప్రవేశ ద్వారం ద్వితీయ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దీని నిర్మాణానికి సహకరించిన గుబ్బల మణేశ్వరరావు దంపతులు యాగం నిర్వహించారు. అనంతరం అన్నసంతర్పణ చేశారు.

**సొంత ఊరిపై మమకారం**

**దేవాలయాల అభివృద్ధికి శ్రీకారం**

సొంత ఊర్లో దేవాలయాలు అభివృద్ధి చెందాలని దొంతికూరు గ్రామానికి చెందిన గుబ్బల మనేశ్వరరావుఆరాటపడ్డారు.తెలంగాణ రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ రంగంలోడబ్బులు సంపాదించిన ఆయన అంతటితో సంతృప్తి చెందలేదు.ఆయనకు విపరీతమైన భక్తి,దేవతల శక్తిసామర్థ్యాల పై అపార నమ్మకందీంతో గ్రామంలో ఉన్న దేవాలయాలు అభివృద్ధికి తన వంతు సహకారాన్ని అందించారు.దొంతుకూరు గ్రామంలో ఉన్న గ్రామ దేవతలు వనుములమ్మ,మరిడమ్మ ఆలయాలకు వెళ్లే దారిలో స్వాగత ద్వారాన్ని ఏర్పాటు చేశారు. ఈనెల 24 తో ఈ ద్వారానికి రెండు సంవత్సరాలు పూర్తి అవుతుంది. ఈ సందర్భంగా వార్షికోత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఇదే గ్రామంలో పెద్ద చెరువు వద్ద నిర్మించిన రామాలయానికి రూ 60000 విరాళాన్ని ఇచ్చారు.సత్తమ్మ చెట్టు వద్ద ఏర్పాటుచేసిన రామాలయానికి రూ 50000 ఇచ్చారు.

## గొలుగొండలో వీఓఏలకు 5జీ స్మార్ట్ ఫోన్ల పంపిణీ

సాంకేతికతతో మహిళా సంఘాల బలోపేతం



**గొలుగొండ ఏప్రిల్ 24. (అఖండ భూమి న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో గొలుగొండ మండలంలోని 47 మంది వి.ఓ.ఏలకు 5జీ స్మార్ట్ సెల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం శుక్రవారం మండల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఏపీఎం కరుణానిధి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు, ఎంపీపీ గజ్జలపు మాణికుమారి, ఎంపీడీఓ శ్రీనివాసరావు చేతుల మీదుగా ఫోన్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళా పొదుపు సంఘాల బలోపేతానికి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు వేగంగా చేరవేయడానికి ఆధునిక సాంకేతికత ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. స్మార్ట్ ఫోన్ల ద్వారా స్వయం సహాయక సంఘాల లావాదేవీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం సులభమవుతుందని, తద్వారా పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. అలాగే క్షేత్రస్థాయిలో ప్రభుత్వానికి, సంఘాలకు మధ్య సమాచార మార్పిడి మరింత వేగవంతం అవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్, జనసేన మండల అధ్యక్షులు గండెం దొరబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏల్‌పురంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ గ్రామసభ

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ నూకరాజు హామీ



**గొలుగొండ ఏప్రిల్ 24. (అఖండ భూమి న్యూస్) :** జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా గొలుగొండ మండలం ఏల్‌పురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, తహశీల్దార్ కాకర నూకరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. గ్రామాభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా చర్చించారు. గ్రామస్థులు తమ వార్డుల్లోని మౌలిక వసతులు, ఇతర సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలను పరిశీలించిన తహశీల్దార్ నూకరాజు త్వరితగతిన పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి. ఏవో రామమ్మ

వి ఏ ఏ. వి హెచ్ ఎస్ లకు శిక్షణా తరగతులు



**మాచవరం ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్) :** రైతులు పురుగు మందుల వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మాచవరం మండలం వ్యవసాయ అధికారి రామమ్మ సూచించారు. శుక్రవారం మాచవరం మండలం కొత్త గణేషన్ పాడు రైతు సేవా కేంద్రంలో మండలంలోని వి ఏ ఏ ,వీ హెచ్ ఎస్ లకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రామమ్మ మాట్లాడుతూ అన్ని గ్రామాల రైతులకు పిఎం దేస్ కిట్స్ అందించే విధంగా ప్రణాళిక రూపొందించాలన్నారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అందరూ సహాయంగా ఉండాలన్నారు ఆయా గ్రామాల్లో పురుగుమందుల వినియోగం తగ్గించి ప్రతి ఒక్కరు ప్రకృతి వ్యవసాయంపై దృష్టి పెట్టేలా ఈ ఉద్యమం ముందుకు సాగాలన్నారు. మాచవరం మండలం ఇన్చార్జ్ సునీల్ కుమార్ రవికుమార్ మాట్లాడుతూ పి ఎం డి ఎస్ లో ప్రతి ఒక్క రైతు 25 నుంచి 30 రకాల విత్తనాలతో 20 కేజీలు ఎకరా విస్తీర్ణంలో చల్లాలన్నారు అలాగే కషాయాలు ద్రావణాలు ఘన ద్రావణాలు జీవామృతం మరియు ప్రతి ఒక్కరూ ముందు జాగ్రత్తగా విత్తన గుళికల విధానంలో పీఎండీఎస్ చల్లుకోవాలని తద్వారా రైతుల సకాలంలో విత్తనాలు మొలకెత్తడానికి మరియు ఎండ వేడిమి తట్టుకోవడానికి ఉపయోగపడతాయన్నారు. గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు మొదటిరోజు శిక్షణ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు

# జలధార జల హారతి ద్వారా గ్రామాల్లో నీటి వనరుల పునరుద్ధరణ

## వీబీ జీ రామ్ జీ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి








**కర్నూలు (క్రిష్ణగిరి) ఏప్రిల్, 24 (అఖండ భూమి) :** జలధార--జల హారతి పనులతో నీటి భద్రతను బలోపేతం చేస్తూ భూగర్భ జలాల పెంపే లక్ష్యంగా నీటి వనరులను పునరుద్ధరించడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. శుక్రవారం కృష్ణగిరి మండలం అమకతాడు గ్రామంలో జలధార - జల హారతి కార్యక్రమంలో భాగంగా చౌడమ్మ కుంట చెరువు, భద్రుడు చెక్ డ్యామ్ పనులకు కలెక్టర్ భూమి పూజ చేసి పూడిక తీత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...పరిసర ప్రాంతాల్లో ఉన్న ఎత్తు ప్రాంతం నుండి వర్షపు నీరు క్రింది ప్రాంతమైన అమకతాడు చౌడమ్మ చెరువు, భద్రుడు చెక్ డ్యామ్‌లకు చేరుకునేలా ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ఈ చెక్ డ్యామ్ సుమారు 20 మీటర్ల లోతు, 200 మీటర్ల పొడవుతో నిర్మించబడుతూ, దాదాపు 18 లక్షల లీటర్ల నీటి నిల్వ సామర్థ్యం కలిగి ఉంటుందని చెప్పారు. దీని ద్వారా సుమారు 15 హెక్టార్ల వ్యవసాయ భూమికి సాగునీరు అందించవచ్చని వివరించారు. ఇక గ్రామంలోని ఉప్పువంక, పడమరవంక, ఇతర వంకల ద్వారా హెచ్.ఎన్.ఎస్.ఎస్ కాలువను చెరువులు, కుంటలు, కాలువలతో అనుసంధానం చేసే పనులు, మరమ్మత్తులు, పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ పనులు చేపడుతున్నామని తెలిపారు. హంద్రీ-నీవా కాలువ నీటిని సమర్థవంతంగా వినియోగించుకుని ఈ ప్రాంతంలో సాగునీరు మరియు భూగర్భ జలాలను పెంచే చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ చర్యల వల్ల బోర్‌వెల్స్‌కు నీటి లభ్యత పెరిగి భూగర్భ జలాలు గణనీయంగా మెరుగుపడతాయని పేర్కొన్నారు. ప్రజలకు సాగునీరు, త్రాగునీరు సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జలధార--జల హారతి కార్యక్రమం ద్వారా భూగర్భ జలాలను కనీసం 3 మీటర్ల మేర పెంచడమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతున్నామని చెప్పారు. జిల్లాలోని 246 ఎం.ఐ ట్యాంక్‌లకు అనుసంధానంగా కాలువలు, పూడికతీత, జంగిల్ క్లియరెన్స్ వంటి మొత్తం 3,445 పనులను గుర్తించామని, వీటిని వీబీ జీ రామ్ జీ పథకం ద్వారా అమలు చేస్తున్నామని తెలిపారు. అనంతరం అక్కడ పనులు చేస్తున్న వేతనదారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ...ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని, వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని శ్రామికులు ఉదయం 6 గంటలకే పనులకు హాజరై ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అక్కడ ఉన్న రైతులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..., ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో పండే పంటలను సాగు చేయడం ద్వారా ఖర్చులు తగ్గించుకుని, దిగుబడులు పెంచుకోవచ్చని సూచించారు. ఒకే పంటపై ఆధారపడకుండా బహుళ పంటల సాగు పద్ధతిని అనుసరించడం ద్వారా రైతులు ఆర్థికపరంగా మరింత స్థిరత్వం సాధించగలరని తెలిపారు. ముఖ్యంగా మిల్లెట్స్‌కు చెందిన పంటలను ఎక్కువగా సాగు చేయడం ద్వారా పోషక విలువలతో పాటు మార్కెట్‌లో మంచి డిమాండ్ కూడా లభిస్తుందని వివరించారు. అదేవిధంగా, పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకోవడం రైతులకు అదనపు ఆదాయ వనరుగా మారుతుందని, ఆవులు, మేకలు, గొర్రెల వంటి పశువులను పెంచుకోవడం ద్వారా నిరంతర ఆదాయం పొందడమే కాకుండా సేంద్రియ వ్యవసాయానికి అవసరమైన ఎరువులు కూడా అందుబాటులో ఉంటాయని చెప్పారు. వ్యవసాయం మరియు పశుపోషణను సమన్వయం చేసుకుంటే రైతుల జీవనోపాధి మరింత బలపడుతుందని పేర్కొన్నారు. రైతులు నష్టపోకుండా ఉండేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని, ఆ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు ప్రభుత్వం ఇచ్చే సూచనలు పాటించి సహకరించాలని కలెక్టర్ కోరారు. రైతుల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందరూ కలిసికట్టుగా పనిచేస్తే వ్యవసాయ రంగం మరింత పురోగతి సాధిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పిడి నరసింహారెడ్డి, ఇరిగేషన్ ఎస్.ఈ బాలచంద్రారెడ్డి, పత్తికొండ ఆర్డీఓ మధుసూదన్ రెడ్డి, పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆలంకొండ నబీ, మాజీ శ్రీశైలం దేవస్థానం డైరెక్టర్ మర్రి శ్రీరాములు, సాగర కార్పొరేషన్ డైరెక్టర్ ఎల్.వి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టాదారుల గుడిసెలు పీకి వేయడంపై స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విచారణ



**శంఖవరం: ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్) :** మండల కేంద్రం శంఖవరంలోని వైష్ణవ మాన్యం కాలనీలో లబ్ధిదారులకు ఇచ్చిన ప్రభుత్వ స్థలాల్లో సదరు పట్టాదారులు పాకలు వేసుకుని నివసిస్తున్న గుడిసెలను పీకి వేయడంపై స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి రత్నమణి శుక్రవారం విచారణ చేపట్టారు. వివరాల ప్రకారం ఈ నెల 20 వ తేదీన (ఆదివారం) స్థానిక వీఆర్వోలు అత్యుత్సాహంతో పంచాయితీ కార్మికులను వెంట తీసుకుని గుడిసెలను పీకి వేయడంతో పట్టాదారులైన బాధితులు ఫిర్యాదు చేసేందుకు తహసిల్దార్ కార్యాలయానికి చేరుకోగా అధికారులు అందుబాటులో లేకపోవడంతో కార్యాలయం ఆవరణలో గల జాతీయ నేతల విగ్రహాలకు ఫిర్యాదు పత్రాలను అందించారు. దీనితో స్పందించిన జిల్లా కలెక్టర్, పెద్దాపురం ఆర్డీఓ ఆదేశాల మేరకు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రత్నమణి ఫిర్యాదుదారులైన సామాజిక కార్యకర్త మేకల కృష్ణ, బొమ్మిడి సత్యనారాయణ (చిట్టిబాబు), రేలంగి వెంకట సత్యనారాయణ (దొంగబాబు), పగడాల మోహన సన్యాసిరావు (బాబ్జి) తదితరులను తాసిల్దార్ కార్యాలయానికి పిలిపించి విచారణ చేసారు. ఫిర్యాదుదారులు తమ దగ్గర ఉన్న ఆధారాలను చూపించి, బాధితులకు న్యాయం చేయాలని, దౌర్జన్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రత్నమణి కోరారు. దీనిపై రత్నమణి మాట్లాడుతూ మరో మారు క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ చేసి బాధితులకు న్యాయం చేస్తానని, అధికారులపై వచ్చిన ఆరోపణలు రూఢీ అయితే చర్యలు తప్పవన్నారు. విచారణలో ఆమెతో పాటు తహసిల్దార్ తాతారావు, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దార్ భారతి పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు సకాలంలో పౌష్టి ఆహారం తీసుకోవాలి. సూపర్వైజర్ వెంకటలక్ష్మి

### మాచవరంలో పోషణ పక్వాడా కార్యక్రమం



**మాచవరం ఏప్రిల్ 24. అఖండ భూమి న్యూస్ :** గర్భిణీ స్త్రీలు సకాలంలో పౌష్టిక ఆహారాన్ని తీసుకొని బిడ్డ ఎదుగుదలకు తోడ్పడాలని అంగన్వాడి మాచవరం సెక్టార్ సూపర్వైజర్ వెంకటలక్ష్మి కోరారు. మాచవరం ఎస్సీ కాలనీలో అంగన్వాడి సెంటర్లో పక్వాడ పోషణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీ స్త్రీలకు పౌష్టిక ఆహారాన్ని బాలమృతం ప్యాకెట్లను పంపిణీ చేశారు. సూపర్వైజర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ చిన్నారులు సెల్ ఫోన్ లకు దూరంగా ఉంచి తల్లిదండ్రులు వారికి దగ్గరగా ఉండి ప్రేమ చూపండి అన్నారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన జాగ్రత్తలు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు ఆయాలు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు పాల్గొన్నారు అనంతరం అంగనవాడి సెంటర్లో రంగురంగులతో రంగవల్లులు వేశారు

## గోలే మంగమ్మ మృతి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం: పూషడపు కుమారస్వామి



**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి, ఏప్రిల్ 24, అఖండ భూమి న్యూస్ ) :** గుల్లపల్లి గ్రామానికి చెందిన పడితపు సామ్రాజ్యం, గోలి మంగమ్మ మృతి పట్ల వారి కుటుంబాలకు శుక్రవారం పూషడుపు కుమారస్వామి ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, అనగాని శివప్రసాద్ ల సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రభుత్వపరంగా కుటుంబాలకు తగిన విధంగా సహాయ సహకారాలు అందిస్తామని కుమారస్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఒక్కో కుటుంబానికి 10,000 రూపాయలు చొప్పున గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆకురాతి సుబ్రమణ్యం, స్థానిక నాయకులు కుటుంబ సభ్యులకు అందజేశారు.

## శారద హైస్కూల్‌లో మహిళా భద్రతపై అవగాహన సదస్సు



**చిలకలూరిపేట ఏప్రిల్ 24 (అఖండ భూమి న్యూస్) :** పట్టణంలోని శారద హైస్కూల్‌లో విద్యార్థినులకు మహిళా భద్రత మరియు చట్టాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ బి. సుబ్బా నాయుడు , రూరల్ ఎస్ఐ జి. అనిల్ కుమార్ మరియు కె. లేఖ ప్రియాంక పాల్గొని విద్యార్థినులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మహిళలు మరియు బాలికలు తమ రక్షణ కోసం ప్రభుత్వం కేటాయించిన హెల్ప్‌లైన్ నంబర్లను వినియోగించుకోవాలని సూచించారు.

181 గృహహింస మరియు వరకట్న వేధింపుల ఫిర్యాదుల కోసం.

112 ఏదైనా అత్యవసర సేవల (జుఎవతీస్త్రవఅషఎ) కోసం.

1091 మహిళా వేధింపులు మరియు అక్రమ రవాణా నిరోధం కోసం.

1098 బాలలపై లైంగిక వేధింపుల ఫిర్యాదుల కోసం.

1030 సైబర్ నేరాలకు గురైనప్పుడు సమాచారం అందించడానికి. కార్యక్రమంలో భాగంగా బాలికలకు 'గుడ్ టచ్ మరియు బ్యాడ్ టచ్' పట్ల అవగాహన కల్పించడంతో పాటు, రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆపద సమయంలో భయం వీడి పోలీసులను సంప్రదించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థినులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## అంగ రంగ వైభవంగా కావురమ్మ తల్లి తిరునాళ్లు



**( రేపల్లె నియోజకవర్గ ఇన్చార్జి: సిహెచ్ రాంబాబు. చెరుకుపల్లి, ఏప్రిల్ 24, అఖండ భూమి న్యూస్) :** మండలంలోని కావూరు గ్రామ దేవత శ్రీ కావురమ్మ తల్లి తిరుణాల మహోత్సవాన్ని శుక్రవారం గ్రామస్తులు ,భక్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. తిరుణాల సందర్భంగా విద్యుత్ ప్రభలు ,పాట కచేరీలు ,డప్పు వాయిద్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. తిరుణాల సందర్భంగా తెల్లవారుజాము నుండి అమ్మవారికి గ్రామస్తులు బంధు సమేతంగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కుబడులు సమర్పించుకున్నారు. అమ్మవారిని దర్శించుకునేందుకు పలువురు ప్రముఖులు గ్రామానికి విచ్చేయడంతో సందడి వాతావరణం నెలకొంది. తిరునాళ్లలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా ఎస్సై తిరుపతి రావు బందోబస్తు నిర్వహించారు.

## భారీ ర్యాలీగా అన్నవరం తరలి వెళ్లిన పర్వత సురేష్




**శంఖవరం ఫిబ్రవరి 24 (అఖండ భూమి న్యూస్) :** ప్రత్తిపాడు నియోజకవర్గం టిడిపి సీనియర్ నేతగా పేరుగాంచిన పర్వత సూర్యరావు(సురేష్) అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారి పాలకమండలి సభ్యునిగా ప్రమాణ స్వీకారోత్సవానికి భారీ జన సమూహంతో, ప్రత్తిపాడు నియోజకవర్గం కూటమి నేతలతో కలసి భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఇటీవల అన్నవరం దేవస్థానానికి పాలకమండలి ప్రకటించగా పర్వత సురేష్ ధర్మకర్తగా నియమితులయ్యారు. దీనితో శుక్రవారం అన్నవరం దేవస్థానం పైన ప్రమాణ స్వీకారోత్సవానికి వెళ్లేందుకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, నియోజకవర్గంలోని రౌతులపూడి, శంఖవరం, ప్రత్తిపాడు, ఏలేశ్వరం మండలాల నుండి కూటమి నేతలు కార్యకర్తలు శంఖవరంలోని సురేష్ గృహానికి చేరుకున్నారు. అల్పాహారం స్వీకరించిన అనంతరం శంఖవరంలో సురేష్ గృహం నుండి భారీ ర్యాలీతో కాన్వాయ్ లో ప్రజలకు అభివాదం చేస్తూ అన్నవరం తరలి వెళ్లారు.

## ప్రొటీన్ బార్లు ఆరోగ్యానికి మంచివేనా.. వీటి వల్ల కలిగే



ఒకప్పుడు కుటుంబ సభ్యులతో కలిసి, ప్రశాంతంగా భోజన బల్లపై కూర్చుని అల్పాహారాన్ని ఆస్వాదించే సంప్రదాయం ఉండేది. కానీ, నేటి జీవితంలో వేగం పెరగడంతో అల్పాహారం యొక్క నిర్వచనమే మారిపోయింది. ప్రస్తుతం చాలా మందికి ఉదయం ఈమెయిల్స్ చూస్తూనే ఓ టోస్ట్‌ను త్వరగా తినేయడం, లేదా ఒక చెంచా సీరియల్‌ను మింగేయడం మామూలైపోయింది. మరికొందరు అయితే, అల్పాహారాన్ని పూర్తిగా దాటవేస్తున్నారు. ప్రొటీన్ బార్లు ఆరోగ్యానికి మంచివేనా.. వీటి వల్ల కలిగే బెనిఫిట్స్.. సైడ్ ఎఫెక్ట్స్ గురించి తెలుసా?నేటి ఆధునిక జీవనశైలిలో ఉరుకుల పరుగుల మధ్య బ్రేక్‌ఫాస్ట్ త్వరగా ముగించడం సాధారణమైపోయింది. సమయంతో పరుగులు తీస్తున్న మనకు, ప్రోటీన్ బార్‌లు ఎంతో సౌకర్యవంతమైన ఎంపికగా మారాయి. మరి, ఇవి నిజంగా ఆరోగ్యకరమైనవేనా? ఇవి పోషకాహార లోపాలకు దారి తీయగలవా? నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం..

**ప్రోటీన్ బార్ల ప్రాబల్యం ఆరోగ్య ప్రదాతలా?**

ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపే యువతలో ప్రోటీన్ బార్‌లు ఇప్పుడు ఒక ప్రముఖ అల్పాహార ఎంపికగా నిలుస్తున్నాయి. సౌకర్యవంతంగా ఉండటంలో వీటికి తిరుగులేదు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు, మెట్రోలో లేదా క్యాబ్‌లో వెళ్తున్నప్పుడు, ప్రోటీన్ బార్ తినడం సులభమైన ఎంపిక. దీనికి తోడు, "ఆరోగ్యకరమైనది" అనే భావనతో, అల్పాహారంగా 10-15 గ్రాముల ప్రోటీన్‌ను తీసుకున్నామనే సంతృప్తి లభిస్తుంది.

**ప్రోటీన్ బార్‌లు: అథ్లెట్ల నుంచి సామాన్యుల వరకు**

గతంలో, ప్రోటీన్ బార్‌లు లేదా హై-ప్రోటీన్ స్నాక్ బార్‌లు అథ్లెట్లను లక్ష్యంగా చేసుకుని తయారు చేయబడ్డాయి. సుమారు 1980ల సమయంలో, ఇవి కండరాలను బలోపేతం చేయడానికి, ముఖ్యంగా వ్యాయామం తర్వాత, త్వరిత, సులభమైన ప్రోటీన్ బూస్ట్‌లను అందించాయి. కాలక్రమేణా, 20వ శతాబ్దం చివరలో,

## భారత్‌కు కొత్త సవాల్.. పిల్లల్లో చాపకింద నీరులా ఆ వ్యాధి.. నగరాల్లోని చిన్నారులపైనే పంజా



ప్రపంచవ్యాప్తంగా దాదాపు 1.2 మిలియన్ల మంది (0-19 ఏళ్లలోపు) టైప్ 1 మధుమేహంతో సతమతమవుతుండగా, ఇందులో భారత్ వాటా గణనీయంగా ఉంది. దేశంలో ఈ పరిస్థితి ఆందోళనకరంగా మారుతోంది. చిన్నపిల్లల్లో టైప్ 1 మధుమేహం కేసుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ, దీనిపై అవగాహన, అందుబాటులో ఉన్న వనరులు ఇప్పటికీ పరిమితంగానే ఉన్నాయి. టైప్ 1 మధుమేహం అనేది ఒక స్వయం ప్రతిరక్షక వ్యాధి. దీనిలో ప్యాంక్రియాస్ చాలా తక్కువ లేదా అసలు ఇన్సులిన్‌ను ఉత్పత్తి చేయదు. ఇది టైప్ 2 మధుమేహంలా జీవనశైలి కారకాలతో ముడిపడి ఉండదు. తరచుగా పిల్లలు, టీనేజర్స్‌లో ఇది బయటపడుతుంది. అంతర్జాతీయ డయాబెటిస్ ఫెడరేషన్ (ఐడీఎఫ్) ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా 0-19 సంవత్సరాల వయస్సు గల దాదాపు 1.2 మిలియన్ల మంది దీని బారిన పడ్డారు. ఇందులో భారతదేశం గణనీయమైన వాటాను కలిగి ఉంది. భారతదేశంలో సుమారు లక్ష మందికి పైగా పిల్లలు టైప్ 1 మధుమేహంతో జీవిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో దీని ప్రాబల్యం గ్రామీణ ప్రాంతాల కంటే పట్టణాల్లో ఎక్కువగా ఉన్నట్లు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఉదాహరణకు, హర్యానాలోని కర్నాల్‌లో, పట్టణ ప్రాంతాల్లో ప్రతి లక్ష మందికి 26.6 మందికి ఈ వ్యాధి ఉండగా, గ్రామీణ ప్రాంతాల్లో ఇది 4.27 మందిగా ఉంది.

**లక్షణాలు ఇలా ఉంటున్నాయి..**

ముంబైకి చెందిన 16 ఏళ్ల విద్యార్థి ఆరవ్ మెహతా మాట్లాడుతూ, టైప్ 1 మధుమేహంతో జీవించడం అనేది ఎప్పుడూ సిద్ధంగా ఉండటమే అని తెలిపారు. "నా ఫోన్ మాదిరిగానే నా ఇన్సులిన్ కిట్‌ను కూడా ఎప్పుడూ నా వెంట తీసుకెళ్తాను. ఇది నా జీవితంలో ఒక భాగమైపోయింది" అని ఆరవ్ పేర్కొన్నారు. అహ్మదాబాద్‌లోని బీజే మెడికల్ కాలేజ్ అధ్యయనం ప్రకారం, టైప్ 1 మధుమేహం ఉన్న పిల్లల్లో 81.4% కేసులలో అధిక మూత్రవిసర్జన (పాలియూరియా), అధిక దాహం (పాలిడిప్సియా) లక్షణాలు కనిపించాయి. "టైప్ 1 మధుమేహం యొక్క ప్రారంభ నిర్ధారణ ప్రాణాలను కాపాడుతుంది. వివరించలేని బరువు తగ్గడం లేదా అధిక దాహం వంటి సంకేతాలను తల్లిదండ్రులు ఎప్పుడూ విస్మరించకూడదు" అని డయాబెటాలజిస్ట్ డాక్టర్ సమీర్ మల్హోత్రా అన్నారు.

**చికిత్స, క్యూర్ ఎలా ఉంటుంది..**

ప్రతిరోజూ అనేక ఇంజెక్షన్లు తీసుకోవడం లేదా ఇన్సులిన్ పంపులను ఉపయోగించడం. సరైన స్థాయిలను నిర్వహించడానికి క్రమం తప్పకుండా రక్తంలో చక్కెర స్థాయిలను తనిఖీ చేసుకోవడం. కార్బోహైడ్రేట్లు నియంత్రించబడిన సమతుల్య భోజనం తీసుకోవడం. ఇన్సులిన్ సున్నితత్వాన్ని మెరుగుపరచడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటివి చేయాలి.

**భారత్ ఎదుర్కొంటున్న సవాళ్లు**

పిల్లలకు మధుమేహం వస్తుందని చాలా మందికి తెలియదు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో, ఇన్సులిన్, పర్యవేక్షణ పరికరాలు, శిక్షణ పొందిన ఆరోగ్య నిపుణుల అందుబాటు సరిగా లేదు. జీవితకాల ఇన్సులిన్ థెరపీ, పర్యవేక్షణ ఖర్చు చాలా కుటుంబాలకు భరించలేని భారంగా మారుతోంది. పిల్లలు సామాజిక వివక్షను ఎదుర్కొని, భావోద్వేగ, మానసిక ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉంది.

పరిష్కార మార్గాలు

టైప్ 1 మధుమేహం లక్షణాలు, దానిని ఎలా నిర్వహించాలో ప్రజలకు అర్థం చేసుకోవడానికి అవగాహన ప్రచారాలు సహాయపడతాయి. దేశవ్యాప్తంగా ఆరోగ్య సేవలను మెరుగుపరచాలి, తద్వారా ఇన్సులిన్, రక్తంలో చక్కెర పర్యవేక్షణ సాధనాలు సులభంగా అందుబాటులో ఉంటాయి. పిల్లలలో మధుమేహాన్ని త్వరగా గుర్తించి, చికిత్స చేయడానికి వైద్యులు, ఆరోగ్య కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి. కుటుంబాలకు అవసరమైన సహాయం లభించేలా చూసుకోవడానికి జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో టైప్ 1 మధుమేహాన్ని చేర్చాలని నిపుణులు సూచిస్తున్నారు.

# షారుఖ్ 'జవాన్ 2'లో ట్విస్ట్.. సౌత్ హీరో విలన్‌గా?



బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ తన తదుపరి భారీ ప్రాజెక్ట్ 'కింగ్' ముగియకముందే 'జవాన్ 2' కోసం రంగం సిద్ధం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసిన 'జవాన్'కు సీక్వెల్ రాబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. ముఖ్యంగా ఈ రెండో భాగంలో షారుఖ్‌ను ఢీకొట్టే విలన్ పాత్ర కోసం దర్శకుడు అట్లీ ఒక టాలీవుడ్ లేదా కోలీవుడ్ టాప్ స్టార్‌ను రంగంలోకి దింపాలని ప్లాన్ చేస్తుండటం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఆ వివరాలు ఇలా వున్నాయి. బాక్సాఫీస్ రికార్డుల వేటలో 'జవాన్ 2': అట్లీ దర్శకత్వంలో వచ్చిన 'జవాన్' పాన్ ఇండియా స్థాయిలో ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్ రాబోతోందనే వార్త ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పిస్తోంది. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయని, షారుఖ్ తన ప్రస్తుత కమిట్‌మెంట్స్ పూర్తి చేసిన వెంటనే ఈ ప్రాజెక్ట్ పట్టాలెక్కే అవకాశం ఉందని సమాచారం. ఇక మొదటి భాగం విజయం అందించిన ఉత్సాహంతో, రెండో భాగాన్ని మరింత భారీ స్థాయిలో, గ్లోబల్ ఆడియన్స్‌ను మెప్పించేలా రూపొందించాలని మేకర్స్ భావిస్తున్నారు. విలన్ పాత్రలో సౌత్ సూపర్ స్టార్?: 'జవాన్' మొదటి భాగంలో విజయ్ సేతుపతి తన నటనతో విలన్ పాత్రకు ప్రాణం పోశారు. ఇప్పుడు సీక్వెల్ కోసం అట్లీ అంతకంటే పవర్‌ఫుల్ విలన్‌ను వెతికే పనిలో ఉన్నారు. టాలీవుడ్ లేదా కోలీవుడ్‌కు చెందిన ఒక టాప్ హీరోని ప్రతి నాయకుడిగా చూపించాలని అట్లీ ప్లాన్ చేస్తున్నారట. షారుఖ్ లాంటి పెద్ద స్టార్ ను సౌత్ ఇండియాకు చెందిన ఒక టాప్ హీరో ఢీకొంటే ఆ క్రేజ్ వేరే లెవల్‌లో ఉంటుంది. మరి ఆ లక్కీ ఛాన్స్ ఎవరికి దక్కుతుందో, ఆ విలన్ టాలీవుడ్ నుంచా లేక కోలీవుడ్ నుంచా అన్నది సస్పెన్స్‌గా మారింది. అట్లీ మార్క్ మ్యాజిక్.. త్వరలో సెట్ పైకి.. షారుఖ్, అట్లీ కాంబినేషన్ అంటేనే మాస్ ప్రేక్షకులకు పండగ. అందుకే 'జవాన్ 2' వెంటనే పట్టాలెక్కేలా డైరెక్టర్ అట్లీ ప్లాన్ చేస్తున్నారు.. ఇప్పటికే స్క్రిప్ట్ కూడా పూర్తి చేయగా.. షారుక్ ఖాన్ ఆ స్క్రిప్ట్ విని గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ప్రస్తుతం అట్లీ – అల్లు అర్జున్ తో రాకా సినిమా చేస్తున్నారు. అలాగే షారుక్ ఖాన్ కింగ్ సినిమా షూటింగ్లో బిజీగా ఉన్నారు. అన్నీ పూర్తయ్యాక ఈ సినిమా పెట్టాలెక్కనుంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నట్లు సమాచారం. ఒకవేళ సౌత్ సూపర్ స్టార్ ఎవరైనా విలన్‌గా నటిస్తే, ఈ సినిమా కలెక్షన్ల పరంగా మరో చరిత్ర సృష్టించడం ఖాయం. ప్రస్తుతం ఇవన్నీ చర్చల దశలోనే ఉన్నప్పటికీ, షారుఖ్ ఖాన్ లాంటి స్టార్ హీరో సినిమా అంటే అంచనాలు సహజమే. అట్లీ ఈసారి ఎలాంటి మాస్ ట్విస్ట్‌లు ప్లాన్ చేస్తున్నారో, ఆ సౌత్ హీరో ఎవరో తెలియాలంటే అధికారిక ప్రకటన వచ్చే వరకు ఆగాల్సిందే.



# ప్రభాస్ కల్కి2కి టైటిల్ ఫిక్స్ చేశారా?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ఎపిక్ సైన్స్ ఫిక్షన్ మూవీ -కల్కి 2898ఏడీ-. నాగ్ అశ్విన్ డైరెక్షన్‌లో వైజయంతీ మూవీస్ బ్యానర్‌పై అత్యంత ప్రతిష్టాతకంగా రూపొంది బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లని రాబట్టింది. ప్రపంచ వ్యాప్తంగా రూ.1000 కోట్లకు పైనే వసూళ్లని రాబట్టి సీక్వెల్‌పై అంచనాల్ని పెంచేసింది. దీపికా పదుకునే హీరోయిన్‌గా నటించిన ఈ మూవీలోని ఇతర కీలక పాత్రల్లో అశ్వద్ధామగా అమితాబ్ బచ్చన్, సుప్రీం యాస్కిన్‌గా కమల్ హాసన్, మరియమ్‌గా శోభన, రూమీగా రాజేంద్రప్రసాద్ తదితరలు నటించారు. భూమిపై ప్రధాన నగరం, కలియుగాంతం సమయంలో భూమిపై చివరి నగరం కాశీ నేపథ్యంలో.. శంభాల..దేవుడి ఆగమనం వంటి డివోషనల్ ఎలిమెంట్స్‌తో కల్కి అవతారం పుట్టక, దాని చుట్టూ జరిగిన నాటకీయ పరిణామాలని చూపిస్తూ ఓ ఫిక్షనల్ సైన్స్ థ్రిల్లర్‌గా దీన్ని నాగ్ అశ్విన్ తెరకెక్కించిన తీరు, సినిమా ప్రారంభంలో కురుక్షేత్ర సంగ్రామం..సినిమా చివర్లో అర్జునుడు, కర్ణుడు అశ్వద్ధామ కోసం యుద్ధం చేయడం..వంటి అంశాలని చూపిస్తూ ప్రేక్షకుల్ని ఆ నాటి కాలానికి తీసుకెళ్లింది. ఇక సుప్రీమ్ యాస్కిన్‌గా కమల్ హాసన్ పూర్తి స్థాయి పాత్రని పార్ట్ 1లో చూపించలేదు. కల్కిగా ప్రభాస్ నట విశ్వరూపాన్ని కూడా ప్రదర్శించలేదు. వీరికి సంబంధించిన కీలక ఘట్టాలని పార్ట్ 2లో చూపించబోతున్నానని దర్శకుడు హింట్ ఇవ్వడంతో పార్ట్ 2పై అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. ఇటీవలే ఈ మూవీ షూటింగ్ మొదలైంది. ప్రస్తుతం హైదరాబాద్ సిటీ శివార్లలో శర వేగంగా షూటింగ్ జరుగుతోంది. కీలకమైన ఇంటర్వెల్ సీక్వెన్స్ కోసం మేకర్స్ హైదరాబాద్ శివార్లలో భారీ సెట్‌ని ఏర్పాటు చేశారు. అక్కడే కీలక ఘట్టాలని భారీ ఎత్తున చిత్రీకరిస్తున్నారని తెలిసింది. తాజాగా వేసిన భారీ సెట్‌లో చిత్రీకరించే కీలక సన్నివేశాల్లో కమల్ హాసన్, అమితాబ్ బచ్చన్‌లతో పాటు ప్రభాస్ కూడా పాల్గొంటారని సమాచారం. అంతే కాకుండా ఈ సీక్వెల్‌లో పురాణ ఇతిహాసాలకు సంబంధించిన కీలక ఘట్టాలు అధికంగా ఉంటాయని, ఇవి ప్రేక్షకుల్ని సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తారని ఇన్ సైట్ టాక్. కల్కి పుట్టుకకు సంబంధించిన ప్రధాన ఘట్టాలు ప్రధాన హైలైట్‌గా నిలుస్తాయని చెబుతున్నారు. పార్ట్ 1తో పోలిస్తే పార్ట్ 2లో ప్రభాస్ క్యారెక్టర్ చాలా పవర్ ఫుల్‌గా ఉంటుందని, కల్కి అవతారంలో ప్రభాస్‌పై వచ్చే సన్నివేశాలు గూస్ బంప్స్ తెప్పిస్తాయని ఇండస్ట్రీ వర్గాల కథనం. ఇక ఈ మూవీకి -కర్ణ 3102 దీజ- అనే టైటిల్‌ని దర్శకుడు నాగ్ అశ్విన్ ఫిక్స్ చేసినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. అంటే ఈ టైటిల్ నిజమైతే పార్ట్ 3ని కూడా నాగ్ అశ్విన్ ప్లాన్ చేస్తున్నాడా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వచ్చే ఏడాది అత్యంత భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానున్న ఈ సినిమా పాన్ ఇండియా వైడ్‌గా ఎలాంటి సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాల్సిందే.

# అఖిల్ సినిమాకు కింగ్ రిపేర్లు!

అక్కినేని ఫ్యామిలీ నుంచి హీరోగా అరంగేట్రం చేసి ఇన్నేళ్లవుతున్నా సరైన కమర్షియల్ సక్సెస్ దక్కకపోవడంతో ఆలోచనలో పడిన అఖిల్ ఈ సారి ఖచ్చితంగా సక్సెస్‌ని సొంతం చేసుకోవాలనే పట్టుదలతో ఉన్నాడు. బీఫ్యామిలీ బ్యాగ్రౌండ్‌తో సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చిన హీరోల్లో కొంత మంది ఇప్పటిరీ స్టార్ డమ్‌ని సొంతం చేసుకోలేకపోతున్నారు. కమర్షియల్ సక్సెస్‌లు వారికి అందని ద్రాక్షలా మారుతున్నాయి. అయినా సరే కొంత మంది పట్టువదలని విక్రమార్కుల్లా ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అందులో అఖిల్ అక్కినేని ముందు వరుసలో నిలుస్తున్నాడు. చైల్ట్ ఆర్టిస్ట్‌గా -సిసింద్రి-తో కెరీర్ ప్రారంభించినా హీరోగా మాత్రం ఇప్పటికీ సక్సెస్‌ని సొంతం చేసుకోలేకపోతున్నాడు. వి.వి.వినాయక్, హీరో నితిన్‌ని నమ్ముకుని -అఖిల్- మూవీతో హీరోగా అరంగేట్రం చేసినా పెద్దగా ఫలితం లేకుండా పోయింది. ఫస్ట్ మూవీ అని ఎంతో శ్రమించి చేస్తే భారీ డిజాస్టర్ పలకరించి షాక్ ఇచ్చింది. ఆ తరువాత హలో, మిస్టర్ మజ్ను, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచిలర్, ఏజెంట్ వంటి సినిమాలు చేసినా సేమ్ రిజల్ట్. సురేందర్ రెడ్డిని నమ్ముకుని చేసిన -ఏజెంట్- డిజాస్టర్లకే బాప్‌గా నిలిచి కోలుకోలేని దెబ్బకొట్టింది. కథే లేకుండా కంగాలీగా చేసిన సినిమా అంటూ స్వయంగా ప్రొడ్యూసరే సోషల్ మీడియా వేదికగా ప్రకటించడం తెలిసిందే. అక్కినేని ఫ్యామిలీ నుంచి హీరోగా అరంగేట్రం చేసి ఇన్నేళ్లవుతున్నా సరైన కమర్షియల్ సక్సెస్ దక్కకపోవడంతో ఆలోచనలో పడిన అఖిల్ ఈ సారి ఖచ్చితంగా సక్సెస్‌ని సొంతం చేసుకోవాలనే పట్టుదలతో ఉన్నాడు. ఇందు కోసం మోడ్రన్ స్టోరీస్‌ని పక్కన పెట్టి పక్కా పల్లెటూరి స్టోరీతో చేసిన మూవీ -లెనిన్-. కిరణ్ అబ్బవరంతో వినరో భాగ్యము విష్ణుకథ- మూవీని రూపొందించిన మురళీ కిషోర్ అబ్బూరు డైరెక్ట్ చేస్తున్నాడు. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్. సితార నాగవంశీతో కలిసి నాగార్జున నిర్మిస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ సినిమాపై అఖిల్ భారీ అంచనాలే పెట్టుకున్నాడు. రిలీజ్ విషయంలో చాలా రోజులుగా వాయిదా పడుతూ వస్తున్న ఈ సినిమాకు ప్రస్తుతం మార్పులు చేర్పులు చేస్తున్నారట. కింగ్ నాగార్జున పలు మార్పులు సూచించడంతో టీమ్ ప్రస్తుతం ఆ మార్పులు చేస్తోందని,అవి పూర్తయిన తరువాత సినిమా రిలీజ్ డేట్‌ని ప్రకటిస్తుందని ఇన్ సైడ్ టాక్.



# గ్లామర్ తో ఉక్కిరిబిక్కిరి చేస్తున్న మిరాయ్ బ్యూటీ..



తేజ సజ్జా 'మిరాయ్' చిత్రంతో వెండితెరపై మెరుస్తున్న రితికా నాయక్, ఇప్పుడు టాలీవుడ్ లేటెస్ట్ క్రష్‌గా మారిపోయింది. 'అశోక వనంలో అర్జున కళ్యాణం'తో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన ఈ ఢిల్లీ బ్యూటీ, తన సహజమైన నటన మరియు క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో కుర్రకారును ఫిదా చేస్తోంది. తాజాగా సోషల్ మీడియాలో ఆమె షేర్ చేసిన ఫోటో షూట్ వైరల్ అవుతుండటంతో, నెటిజన్లు రితికా అందానికి మరియు ఆమె ముఖంలోని అమాయకత్వానికి ఫిదా అయిపోతున్నారు. ఆ విశేషాలు చూద్దాం.. టాలీవుడ్ ఎంట్రీ.. నవ్వుతోనే మాయ: రితికా నాయక్ ఢిల్లీ నుంచి వచ్చిన అందాల భామ. 2019లో 'ఢిల్లీ టైమ్స్ ఫ్రెష్ ఫేస్' విజేతగా నిలిచిన ఈమె, విశ్వక్ సేన్ నటించిన 'అశోక వనంలో అర్జున కళ్యాణం' సినిమాతో మన ముందుకు వచ్చింది. ఆ సినిమాలో తన పక్కింటి అమ్మాయి లాంటి లుక్‌తో అందరినీ ఆకట్టుకుంది. ఇక ఆ తర్వాత నాని నటించిన 'హాయ్ నాన్న'లో చిన్న పాత్రలో కనిపించినా, తనదైన ముద్ర వేసింది. గత ఏడాది తేజ సజ్జా సరసన 'మిరాయ్' లాంటి భారీ ఫాంటసీ సినిమాలో ఛాన్స్ కొట్టేసి అందరి దృష్టిని తనవైపు తిప్పుకుంది. సోషల్ మీడియాలో ఫోటో షూట్ రచ్చ: రితికా తన ఇన్‌స్టాగ్రామ్‌లో యాక్టివ్‌గా ఉంటూ ఎప్పటికప్పుడు కొత్త ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఆమె పోస్ట్ చేసిన ఫోటో షూట్ సోషల్ మీడియాలో ఒక రేంజ్‌లో హల్చల్ చేస్తోంది. పద్ధతైన చీరకట్టులో మెరుస్తూనే, మరోవైపు మోడ్రన్ డ్రెస్‌లలో గ్లామర్ ఒలకబోస్తూ తనలోని వైవిధ్యాన్ని చూపిస్తోంది. ఇక రితికా నవ్వులో ఉండే ఆ సహజమైన క్యూట్‌నెస్ తనకి పెద్ద ప్లస్ పాయింట్ అని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఆమె ముఖంలోని అమాయకత్వం చూసి యూత్ తెగ మురిసిపోతున్నారు. ప్రమోషన్స్‌లో క్రేజీ కామెంట్స్: వెండితెరపై తనకు నచ్చిన హీరోలతో రొమాన్స్ చేసే అవకాశం వస్తే అస్సలు వదులుకోనని సరదాగా చెప్పేసింది. ఇక ఆమె మాటలు, యాటిట్యూడ్ చూస్తుంటే భవిష్యత్తులో ఈ అమ్మడు టాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా ఎదగడం ఖాయమనిపిస్తోంది. ఇక 'మిరాయ్' సినిమాకు తో వచ్చిన స్పందన చూస్తుంటే రితికా కెరీర్ మరో మెట్టు ఎక్కినట్లయింది. స్టార్ హీరోయిన్ మెటీరియల్: ఏదైనా సినిమాలో హీరోయిన్ కేవలం అందంగా ఉంటే సరిపోదు, ఆ పాత్రకు తగ్గట్టుగా పర్ఫెక్ట్ ఎక్స్‌ప్రెషన్స్ పలకాలి. రితికా నాయక్ విషయంలో అది అక్షరాలా నిజమవుతోంది. సంప్రదాయక రూపమైనా, ట్రెండీ లుక్ అయినా తను ఎంతో ఈజ్‌తో క్యారీ చేస్తోంది. ఇక ఇప్పుడున్న హీరోయిన్ల పోటీలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడంలో రితికా సక్సెస్ అయిందనే చెప్పాలి. మరి ఈ 'మిరాయ్' భామ మున్ముందు ఇంకెన్ని క్రేజీ ప్రాజెక్టులతో మనల్ని అలరిస్తుందో వేచి చూడాల్సిందే!

# ఆ స్టార్ హీరోతో క్లాసిక్ డైరెక్టర్ మాసా?

క్లాసా? భాయ్‌జాన్ సల్మాన్ ఖాన్ కథానాయకుడిగా వంశీ పైడిపల్లి దర్శకత్వంలో ప్రతిష్టాత్మక చిత్రం బుధవారం ముంబైలో ఘనంగా ప్రారంభమైంది.

భాయ్‌జాన్ సల్మాన్ ఖాన్ కథానాయకుడిగా వంశీ పైడిపల్లి దర్శకత్వంలో ప్రతిష్టాత్మక చిత్రం బుధవారం ముంబైలో ఘనంగా ప్రారంభమైంది. ముంబైలోని ప్రత్యేకమైన లొకేషన్‌లో పూజా కార్యక్రమాలతో ప్రాజెక్ట్ పట్టాలెక్కింది. ఈ క్రేజీ కాంబో గురించి గత కొంత కాలంగా జరుగుతోన్న ప్రచారం నేటితో అధికారకమైంది. సినిమా అధికారికంగా రూపం దాల్చడంతో రెండు పరిశ్రమల అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో లేడీ సూపర్ స్టార్ నయన తార కథానాయికగా నటిస్తుండటం విశేషం. ముంబైలో జరిగిన లాంచ్ వేడుకలో సల్మాన్ ఖాన్‌తో పాటు నయనతార కూడా పాల్గొన్నారు. జవాన్- చిత్రంతో బాలీవుడ్‌లో నయనతార ఎంత ఫేమస్ అయిందో తెలిసిందే. ఆ విజయంతో ఎన్నో అవకాశాలు వచ్చాయి. ఎందరో స్టార్లు అమ్మడితో కలిసి పని చేయాలని ఆశపడ్డారు. కానీ ఆ ఛాన్స్ అందరికీ కాదు. కొందరికే అన్నట్లు షారుక్ తర్వాత సల్మాన్ ఖానే కే అవకాశం కల్పించింది. దీంతో సల్మాన్-నయన్ కాంబినేషన్ నెట్టింట క్రేజీగా మారింది. మేకర్స్ విడుదల చేసిన వీడియోలో వీరిద్దరూ షూటింగ్ ప్రారంభోత్సవంలో పాల్గొనడం నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ జంట వెండితెరపై ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తారో?; చూడాలని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ముంబైలో ఏర్పాటు చేసిన ఓ భారీ ఇంటి సెట్‌లో తొలి సన్నివేశాన్ని చిత్రీకరించారు. ఈ సినిమాను టాలీవుడ్ నిర్మాత దిల్ రాజు శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. రాజుగారికిది బాలీవుడ్‌లో మైలురాయి లాంటి ప్రాజెక్ట్. వంశీ పైడిపల్లి – దిల్ రాజుల మధ్య ఉన్న విజయవంతమైన అనుబంధం గురించి తెలిసిందే. ఇద్దరి కాంబినేషన్ లో ఎన్నో సక్సెస్ ఫుల్ చిత్రాలు వచ్చాయి. బాక్సాఫీస్ వద్ద ఆ చిత్రాలు మంచి వసూళ్లను రాబట్టాయి. అదే నమ్మకంతో రాజుగారు మరోసారి వంశీ తో ముందుకెళ్తున్నారు. ఇద్దరు సల్మాన్ ఖాన్‌ను ఓ కొత్త కోణంలో చూపించే ప్రయత్నం చేస్తున్నారు. వంశీ పైడిపల్లి తన సినిమాల్లో ఎమోషన్స్ , మాస్ ఎలిమెంట్స్‌ను సరి సమానంగా మేళవించడంలో దిట్ట.



సల్మాన్ ఖాన్ ఇమేజ్‌కు తగినట్లుగా ఓ పవర్‌ఫుల్ యాక్షన్ డ్రామాను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. -మహర్షి-, -వారసుడు- వంటి క్లాసిక్ చిత్రాలను అందించిన వంశీ హిందీ మార్కెట్ విషయంలో కొత్త స్ట్రాటజీతో వెళ్తున్నారు. పాన్ ఇండియా స్థాయిలో భారీ వ్యయంతో రూపొందుతున్న చిత్రాన్ని 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉంది. ఈ సినిమాకు -దిల్, దిమాగ్, జిగర్ సే- అనే నినాదంతో మేకర్స్ ప్రమోషన్లు ప్రారంభించారు. షూటింగ్ ప్రారంభమైన మొదటి రోజే చిత్ర బృందం ఎంతో ఉత్సాహంగా కనిపిస్తోంది. ముంబైలో నెల రోజుల పాటు సుదీర్ఘమైన షెడ్యూల్‌ను ప్లాన్ చేశారు. ఇందులో కీలకమైన యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరించనున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ ఈ చిత్రానికి సంగీతం అందించే అవకాశం ఉంది.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559